సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాపత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 70 | వెల : 4 | ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలించిచికిత్స ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి... హుటాహుటిని ఉత్తమ్ చేరిక

**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమల పెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు.

మిగతా 2లో...

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

- 60కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి22:** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు.

మిగతా 2లో...

## మారిషస్ స్వాతంత్య్రోత్సవాల అతిథిగా మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** మారిషస్ స్వాతంత్య్రోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు ప్రధాని



మోడీకి ఆహ్వానం అందింది. వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్య్ర దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ గౌరవ అతిథిగా హాజరవుతారని మారి షస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవం గా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్య్రం దక్కింది.

మిగతా 2లో...

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ ం మొదలైంది

మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన



**హైదరాబాద్,ఫిబ్రవరి22:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

మిగతా 2లో...

## కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి
విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల



నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందు కోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం.


36 వేల మంది డేటా ఆపరే టర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు.

మిగతా 2లో...

## అమరావతి నిర్మాణ పనులకు ముమూర్తం ఖరారు

**మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి**
**30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు**

**అమరావతి,ఫిబ్రవరి22:** రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించింది. . ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఏ, ఏడీసీ టెండర్లను పిలిచింది.



సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల పక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది.

మిగతా 2లో...

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది.

ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు.

మిగతా 2లో...

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**
**ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకు వచ్చేందుకు



యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అంది ంచాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘట నలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో...

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది.

మిగతా 2లో...

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్ళెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వా ధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి. ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# బహుజన్ సమాజ్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

**నాయకుల కాలనీ గ్రామ ప్రజలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుంది.....**
**బహుజన రాజ్య స్థాపనకై ఎస్సీ, ఎస్టి, బీసీ,లు ఐక్యమవ్వాలి....**
**బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్....**





**చర్ల, ఫిబ్రవరి,22:** చర్ల మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాల ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నిరంతరం ఈ కుటు ంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. బహుజన రాజ్యాధి కారానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రా చలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియో జకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## శ్రీశైలం ఎడమగట్టు
# కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకు న్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నె ల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమ య్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టులలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

# కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# మారిషస్ స్వాతంత్ర్యోత్సవాల అతిథిగా మోడీ

నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది. ఇప్పుడు ప్రధాని మోడీ హజరవుతారు. ఈ రెండు దేశాల మధ్య పటిష్ట బందం ఉంది.

# బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్ధతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలింది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.

# శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయిట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

# అమరావతి నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు

అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# ఏపీలో ఆదర్శ పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ 25 నుంచి




**న్యూస్9పల్నాడుజిల్లా ప్రతినిధి:-**ఏపీరాష్ట్రవ్యాప్తంగా 164 ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు ఈనెల 25నుంచి మార్చి 31వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు. ఓసీ, బీసీలు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీననిర్వహించనున్నారు.

# సేవలకు పూర్తి సహకారం అందిస్తాం - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**ఆంధ్రప్రదేశ్,** భారతదేశ వ్యాప్తంగా ఇమ్యూనేజేషన్, డిసిజ్ సర్వేలెన్స్ లో డబ్ల్యూ హెచ్ ఓ చేపట్టే కార్యక్రమాలు విస్తరించాలని, కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు పూర్తి సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం నంద్యాల ఎంపీ కార్యాలయంలో డబ్ల్యూ హెచ్ ఓ అధికారుల బృందం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ గ్రామాలకు, అడవుల్లోని చెంచు బిడ్డలకు డబ్ల్యూ హెచ్ ఓ సేవలు విస్తరించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారం మీ సేవలకు ఉంటుందని, తన సహకారం కూడా ఉంటుందని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లాలో డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు తన సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డబ్ల్యూ హెచ్ ఓ ఎన్ పి ఎస్ ఎన్ డాక్టర్ సందీప్ పాటిల్, గుంటూరు డాక్టర్ భవాని, కర్నూలు డాక్టర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కానున్న మాజీ సీఎం.వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశాలు, ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం జరుగుతుంది అని తెలిపారు.

# స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు,గొప్ప విద్యావేత్త "శ్రీ మౌలాన అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో 3, 4, 5 క్లాసుల విలీనంపై త్వరలో కీలక నిర్ణయం



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 క్లాసులను తిరిగి విలీనం చేయడంపై ఎన్నికల కోడ్ తర్వాత విద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది. గత ప్రభుత్వం ఆయా క్లాసులను యు పి ఎస్, హైస్కూళ్లలో కలిపేయడంపై వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. ఇక టెన్త్ విద్యార్థులకు సెలవుల్లో స్పెషల్ క్లాసులు తీసుకున్న టీచర్లకు సిసిఎల్ ఆప్షన్ కల్పిస్తామని అధికారులు తెలిపారు. టీచర్ల బదిలీలపై ప్రైమరీ సీనియారిటీ జాబితాను కోడ్ తర్వాత రిలీజ్ చేస్తామన్నారు.

# ఏపీలో త్వరలో మహిళల రక్షణకు "సురక్ష" యాప్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో మహిళల రక్షణ కోసం 'సురక్ష' పేరుతో మహిళా దినోత్సవం(మార్చి 8వ తేదీ) నాటికల్లా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో ఆమె సమీక్షించారు. ప్రతి జిల్లాలో సురక్ష బృందాలను పెట్టినిఘా పెంచాలని సూచించారు.

# ఊట కాల్వ సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి రైతుల వినతి

## రైతులను కష్టపెడితే ఊరుకునేదిలేదు. - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల** నంద్యాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేదిలేదని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలం బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల్లోని ఊట కాల్వ శిదిలావస్థకు చేరుకోవడంతో మా గ్రామాలకు కేసి కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీరు, తాగు నీరు అందడం లేదని, ఊట కాల్వ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యలు విన్న వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి కేసి కెనాల్ ఈ ఈ ప్రతాప్ తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల ప్రజలను ఇబ్బందిపెట్టే, నష్టం కలిగించే ఊట కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని, 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకుంటే తాను ఊట కాల్వ వద్దకు వెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఈ ఈ కి స్పష్టం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీ శబరికి వినతి పత్రం అందించిన బత్తులూరు గ్రామ పెద్దలు కె. చిన్న వెంకటసుబ్బారెడ్డి, పార్థసారథిరెడ్డి, ఇరిగెల మహేశ్వరరెడ్డి, బి. నాగశేషుడు తదితరులు ఉన్నారు.

# విపత్తులు సంభవించినప్పుడు ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవడం ఎలా ...?

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ ముగింపు



**నల్లగొండ 22 ఫిబ్రవరి,( న్యూస్ 9)**
నల్లగొండ జిల్లా కేంద్రంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్ డిఆర్ ఎఫ్)మరియు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డిఆర్ఎఫ్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో మొదటి విడతగా ఫిబ్రవరి 10 నుండి 21 వరకు 12 రోజులపాటుగా 100 మందితో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా గ్రామీణ సంస్థ నల్లగొండ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ 12 రోజులపాటుగా శిక్షణ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ అధికారులు,నల్లగొండ జిల్లా ఫైర్,అటవీ, వైద్య,రెవిన్యూ, పోలీసు,పంచాయతీరాజ్, మృత్య శాఖ తోపాటుగా వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు%స్త్ర% శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో అగ్ని ప్రమాదాలు,వరదలు, భూకంపాలు మొదలగు విపత్తులు సంభవించినప్పుడు నిర్మూలన నిర్వహణ కొరకు ముందస్తుగా ప్రతిస్పందన తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటుగా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని రక్షించడం,ఆ వెంటనే అవసరమైన ప్రథమశికిత్స చేయడం వివిధ శాఖలతో సమన్వయం చేసుకోవడం మొదలు అంశాలపై అవగాహన శిక్షణ కల్పించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా రెండు రోజులు రెండు గ్రూపులలో (నాలుగు గ్రామాలైన) కనగల్, పర్వతగిరి,మునుగోడు, పులిపలుపుల గ్రామాలను సందర్శన చేయించడం జరిగింది. అలాగే పానగలు ఉదయ సముద్రంలో ఫైర్ ముత్యశాఖ ఆధ్వర్యంలో చెరువుల్లో చిక్కుకున్న వారిని రక్షించడం,ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణతో పాటుగా ఆపదమిత్ర వాలంటీర్లు అందరికీ ప్రతిరోజు హార్ట్ఫుల్ నెస్ మెడిటేషన్ పై, ఓ స్వచ్ఛంద ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం %జ%కల్పించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆధ్వర్యంలో వై.శేఖర్ రెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మరియు ఆపద మిత్ర నోడల్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారితో పాటుగా ప్రాంతీయ శిక్షణ మేనేజర్ డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డిఐటి పి.వెంకటేశ్వర్లు శిక్షణ సమన్వయకర్తగా నిర్వహించారు. ఫిబ్రవరి 21న,శిక్షణ ముగింపు రోజున శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లకు ఐడి కార్డులు, సర్టిఫికెట్లను డిఆర్డిఓ చేతుల మీదుగా బహుకరించినారు. ముగింపు కార్యక్రమంలో ప్రత్యే క ఆహ్వానితులుగా డిఆర్డిఏ డిపిఎం మోహన్ రెడ్డి, ఏపిఎ ప్రభాకర్,డి.పి.ట్రైనర్ విష్ణువర్ధన్, జయ, వెంకన్న, జెఆర్పిల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీను, వెంటనే అమలు చేయాలి.

**తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి. మహిళలకు తక్షణమే 2500 రూపాయలు అకౌంట్ లో జమ చేయాలి. టిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి డిమాండ్ చేశారు,**



**పాల్వంచ ఫిబ్రవరి 22 ( న్యూస్ 9 )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో తాగు బుద్ధి చెబుతామని, ఇచ్చిన ఆరు హామీలల్లో, ఒక ఉచిత బస్సు తప్ప, మరి ఏ పథకం కూడా అమలు చేయలేదు, మహిళలకు 2500 రూపాయలు అకౌంట్ లో జమ చేస్తానని, మాయమాట చెప్పి అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి, వృద్ధులు వితంతువులకు 4000 పింఛన్ ఇస్తానని అబద్ధపు హామీలు తప్ప ఒక్క హామీ కూడా నెరవేర్చలేని, చేతగాని ప్రభుత్వం మాటలకే పరిమితమైన నీ మంత్రివర్గం, ఖబర్దార్ రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో బి ఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని, మహిళా లోకమంతా, ఈ ప్రజా పాలన ప్రభుత్వంపై, విరక్తి చెందారని ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎలక్షన్లో, మహిళల సత్తా చూపెడతామని, ఆమె దుయ్యబట్టారు, ఇకనైనా ఈ ఆరు గ్యారెంటీలో అమల ఈ విధంగా చూడాలని, లేని పక్షంలో కేసీఆర్ నాయకత్వంలో, దశల వారి ఉద్యమాలకు స్వీకారం చుడతామని, ఆమె అన్నారు

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : మునుగోటి సత్యం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోటి సత్యం కోరారు. ఆయన గెలుపుకు కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అయన అన్నారు. కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం ఆయన మాట్లాడుతూ కృష్ణ - గుంటూరు జిల్లా లో ఉపాధ్యాయులు, పట్ట భద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయా లని ఆయన కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేసి అభివృద్ధి చేయలేక,ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశారన్నారు. ఐదేళ్లు అధికారం ఇస్తే ఏపీని లక్షల కోట్ల రూపాయిల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. స్కూళ్లల్లో,కాలేజీలలో, యూనివర్సిటీలకు గంజాయి ని అందించి రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చాడని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ అభివృధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు. నేడు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమంలో రాజీ పడలేదని తెలిపారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు, లక్షలాది మందికి సంక్షేమ పెన్షన్లు అందిస్తున్నాం అని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ముస్తాబు అవుతున్న ప్రభలు

## గ్రామాల్లో ప్రభల సంబరం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
భక్తులకు కోటయ్యస్వామి కొంగు బంగారం. మహాశివరాత్రి పర్వది నాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరగనుంది.చేదుకో కోటయ్యా అంటూ ఒకరోజు ముందు నుంచి ప్రభల తరలింపు.ఒక్కో ప్రభ ఎత్తు 90 అడుగులు పైనే గ్రామాల్లో కోలాహలం. చేదుకో కోటయ్య చేదుకో అంటూ హరహర నామం ప్రతిధ్వనిస్తు కోటప్పకొండకు ప్రభలు బయలు దేరనున్నాయి. మహాపర్వదినాన్ని పురస్క రించుకుని భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరనున్నాయి. కొండపై కొలువున్న కోట య్య స్వామి కిందకు దిగి రావాలంటే కోటిన్నొక్క ప్రభ నిర్మిం చాలని స్థల పురాణం చెపుతోంది. ఈ నమ్మకంతో భక్తులు ప్రభలను నిర్మిస్తూ కొండకు తరలిస్తున్నారు చిలకలూరి పేట,కోటప్ప కొండ భక్తు లకు కోటయ్యస్వామి కొంగు బంగా రం.మహాశివరాత్రి పర్వది నాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొం డ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్ల అంగరంగ వైభవ ంగా జరగ నుంది. మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందు తున్న కోటప్పకొండ తిరునాళ్లలో భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరతాయి. తిరు నాళ్లకు పల్లెల్లో పోటాపోటీగా ప్రభలను నిర్మిస్తారు. ఒక్కో ప్రభ 90 అడుగులకు పైగా ఎత్తులో రూపు దిద్దుకుంటోంది. సం స్కృతి, సంప్రదా యాలకు ఈ ప్రభలు అద్దం పడతాయి.నెల రోజుల ముందుగానేతిరునాళ్లకు నెల రోజుల ముందు నుంచే గ్రామాల్లో భారీ విద్యుత్ ప్రభల సందడి మొదలవు తుంది. ఊరంతా కలసి కట్టుగా ప్రభ పనుల్లో



పాల్గొంటారు. ఈ ఏడా ది తిరునాళ్లకు భారీ విద్యుత్ ప్రభలు తరలి వస్తున్నాయి. ఒక్కో ప్రభ నిర్మాణ వ్యయం రూ.30 నుంచి రూ.35 లక్షల వరకు ఉంటుంది. గతంలో ఎడ్లతో ప్రభను తరలి ంచేవారు. నేడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభ పగ్గాలు పట్టేందు కు వందలాది మంది పాల్గొంటారు. రథం ఇరుసు విరిగితే వెంటనే తయారు చేసేందుకు సంబంధిత పని వారు వెంట నడుస్తారు. రంగు రంగుల లైట్లు, వీటిని వెలిగించే విధా నం చూపరులను కట్టి పడే స్తుంది. ప్రభల నిర్మాణంలో గ్రామా లకు గ్రామాలు పోటీ పడతాయి. ఈ ప్రభలలో పోస కూర్పు ప్రభ లు, మండపాల ప్రభలు, టిక్కీల ప్రభలు, విద్యుత్ ప్రభలు, బాల ప్రభలు ఇలా వివిధ రకాలుగా ఉంటాయి. సాధారణ ప్రభలు అధిక సంఖ్యలో కొండకు తరలి వస్తాయి. ప్రభలపై తిరునాళ్లలో సంగీత విభావరి, నృత్యాలు నిర్వహిస్తారు. నరసరావు పేట మండలంలోని గురవాయపాలెం, ఉప్పల పాడు, కాకాని గ్రామాల నుంచి భారీ విద్యుత్ ప్రభలు కొండకు తరలి వస్తున్నాయి.ఈ ప్రభలదే ప్రత్యేకత.చిలకలూరిపేట, కోటప్పకొండ తిరుణాళ్లలో చిలకలూరిపేట ప్రాంత ప్రభలకు ప్రత్యేకత ఉంది. కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల, బొప్పూడి, పురుషోత్తమపట్నం గ్రామాలలో రెండు రోజులముందే పూర్తిచేసి ప్రభలను ఠీవీగా నిలుపుతారు,చేదుకో కోటయ్య అంటూ శివరాత్రి నాడు బయలుదేరనున్నాయి. పురుషోత్తమపట్నం నుం చి ఈ ఏడాది విడదల, తోట పుల్లప్పతాత, గ్రామ, మండలేనేని, బైరా, చిన్నతోట, యాదవరాజుల, తోట కృష్ణమ్మ ప్రభ ,బ్రహ్మం గారిగుడి బజార్ , ప్రభలు కొండకు బయలుదేరేందుకు సిద్ధమ య్యాయి. క్రమం తప్పకుండా కోటప్పకొండకు ప్రభను నిర్మించే కావూరు ప్రభ ప్రభ 78 వసంతాలను పూర్తిచేసుకుని కోలా హలంగా కొండకు బయలదేరందుకు సిద్ధమైంది. అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల గ్రామాలలో కనులపండువగా గ్రామ తిరు ణాళ్ల పండుగను జరుపు కొనున్నారు. నాదెండ్ల మండలంలోని అవిశాయిపాలెం, అప్పాపురం గ్రామాలకు చెందిన భారీ విద్యుత్ ప్రభలను గ్రామస్తులు సిద్ధం చేశారు.ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రభలను గ్రామస్తులు కొండకు ఊరేగింపుగా తరలి ంచనున్నారు. అవిశాయిపాలెం ప్రభ ఈ ఏడాది 68వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది

# ఏపీలో చెత్త పన్నుకు చెల్లుచీటీ!

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో 2024 డిసెంబరు 31 నుంచి చెత్త పన్ను రద్దు అమల్లోకి వచ్చినట్లుగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. చెత్త పన్ను వసూళ్లను నిలిపివేస్తూ 2024 డిసె ంబరులో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమో దించింది. దానికి గవర్నర్ అనుమతితో ఇటీవలే గెజిట్ విడుదలైంది. తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ఆళ్లగడ్డ**
నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తాతిరెడ్డి శివలక్ష్మమ్మ అను భాధితురాలుకు శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 98,0395 వేల చెక్కును భాధితురాలికి అందించారు. పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని, సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ వెంటనే మంజూరు చేస్తూ భాధితులకు



# కలిసి కట్టుగా నంద్యాల జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల** జిల్లా అభివృద్ధికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి కట్టుగా పనిచేద్దాం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.శనివారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశ లు పెట్టుకున్నారని వారి ఆశలు వమ్ముచేయకుండా , సమస్యలు పరిష్కరించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగుదాం అన్నారు. ప్రతి పథకం అమలు, నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన కు 5 శాతం అమలు చేయాల్చిందేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికతో ప్రజలకు మేలు చేసేందుకు ముందుకు



నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బి వి సుబ్బారెడ్డి, నంద్యాల మూడవ పట్టణ బీజేపీ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల పాదయాత్రను విజయవంతం చేయండి.



**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**


**నంద్యాల**
శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే పాద యాత్రను జయప్రదం చేయాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాల యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన శ్రీశైల పాదయాత్ర విజయవంతం కోసం కో – ఆర్డినేషన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ నంద్యా ల, పాణ్యం, నందికొట్కూరు, శ్రీశైలం నియో జకవర్గాలలోని బైరెడ్డి అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తన వెంట నల్లమల అడవిలో సుమారు 50 కిలో మీటర్ల దూరం కాలినడక ద్వారా శ్రీశైల మల్లన్న జాతరకు తరలివస్తున్నారని అన్నారు. తన వెంట వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలు గకుండా తాగునీరు, ఆహారం, మందులు అందుబాటులో ఉంచామని అన్నారు. అటవీ చట్టాలకు అనుగుణంగా తమ ఆధ్యాత్మిక శ్రీశైలం పాదయాత్ర సాగుతుందన్నారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అటవీ అధికారుల అనుమతి వాహనాల ద్వారా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. కాలనడక న వచ్చే భక్తులు, అభిమానులు ప్రభుత్వ అధికారులకు సహకరించి వారి సహకారం కూడా తీసుకోవాలని, పర్యావరణ కూడా కాపాడుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ కార్యాలయం ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల మండల టీడీపీ నాయకురాలు బైరెడ్డి శంకరమ్మ, భగీరథరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, గణపం పుల్లారెడ్డి, దినేష్ రెడ్డి, మనోజ్ రాయల్, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పాణ్యం శ్రీనివాసయాదవ్, అజయ్, సూరి, వార్డు ఇంచార్జి శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ లక్ష్యంతో ముందుకెళ్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు, కార్పొరేటర్ శిరీష బాబురావు

**కూకట్ పల్లి (మేడ్చల్ డిస్ట్రిక్):**కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లో సభ్యత ది స్కూల్ ప్రి–ప్రైమరీ అన్యువల్ డే గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి ఆహ్వానం మేరకు మూసాపేట్ ఎన్.ఆర్.సి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు విచ్చేసి చిన్న పిల్లలు ఎంతో చక్కగా ప్రదర్శించిన ఆట పాటలను తిలకించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీష మాట్లాడుతూ.. వారికి చక్కటి విద్యను అందిస్తూ భవిష్యత్తుకు దృఢ పునాదులు వేస్తు చదువుతో పాటు పిల్లలు ఆహ్లాదకరంగా ఉండేందుకు ఆటపాటలతో వారిని ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.అలాగే నేటి బాలలే రేపటి పౌరులు అనేవిధంగా పిల్లలందరూ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని గురువులకు,తల్లిదండ్రులకు, సమాజానికి గొప్ప పేరు తెచ్చే వారిగా ఎదగాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపుల్ రాధ, కో ఆర్డినేటర్ శ్వేత, పరుశురాం, టీచర్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం





**ప్రయాగరాజ్,ఫిబ్రవరి22:**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

# కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**నిజామాబాద్,ఫిబ్రవరి22:**రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారికి వెండిచీర సమర్పణ

**కోనసీమ,ఫిబ్రవరి22:** ఆలమూరు మండలంలోని మూలస్థానంలోని శ్రీ ఉమామూలేశ్వరస్వామి దేవస్థానంలో ఉమాదేవి అమ్మవారికి గ్రామానికి చెందిన పేరూరి వంశీకులు, పేరూరి మహేందర్ నాథ్ దంపతులు కలిసి రూ. 3 లక్షల విలువైన 2.5 కిలోల వెండి చీర ఆభరణాన్ని శనివారం ఆలయ ఈవో ఎమ్. శివరామకృష్ణకు అందజేశారు. దీంతో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దాతల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి చీర ఆభరణాన్ని అమ్మవారికి అలంకరింప చేశారు. అలాగే గ్రామ పెద్దలు, పలువురు నేతలు దాతలను అభినందించారు.

# చెత్తపన్ను రద్దు ఉత్తర్వులు జారీ

**అమరావతి,ఫిబ్రవరి22:**ఆంధ్రప్రదేశ్‌లో చెత్త పన్నును ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చాక? చెత్త పన్ను రద్దు చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది డిసెంబర్ 31 నుంచి చెత్త పన్ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా మున్సిపల్ చట్ట సవరణ తర్వాత గెజిట్ జారీ అయింది. ఇక నుంచి ఏపీలో చెత్తపై పన్ను ఉండదు. గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పన్ను వేశారు. దీనిపై కూటమి నేతలు విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో ఇదే అస్త్రంగా విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వస్తే.. చెత్త పన్ను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల హామీల్లో భాగంగా చెత్త పన్ను రద్దు చేశారు.

# పట్టాలు తప్పిన గూడ్సు

**భువనేశ్వర్ ,ఫిబ్రవరి22:**ఇటీవల చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైళ్లు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం, ట్రైన్లలో మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. టెక్నికల్ సమస్యలతో, మానవ తప్పిదాల కారణంగా కూడా రైళ్లు ప్రమాదబారినపడుతున్నాయి.

# పౌష్టిక ఆహారం అనే అంశంపై శిక్షణ

**వనపర్తి జిల్లా ఆత్మకూరు ఫిబ్రవరి 22 :** ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పౌష్టికాహారం ఆరోగ్యం అనే అంశంపై శనివారం మండల సమైక్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏపీఎం శ్రీనివాసులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటినుండి ప్రసరించేంతవరకు తీసుకోవాల్సిన పౌష్టికాహారాన్ని ఆరోగ్యంపై వారు వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్.పిడి లక్ష్మమ్మ ఏపీఎం సాక్రు నాయక్ సీసీలు గ్రామ సమైక్య అధ్యక్షులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్య గిరీంద్ర స్వామి హుండీ లెక్కింపు

**శంకరపట్నం/ ఫిబ్రవరి 22 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై వెలసిన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆదాయం రూ.13,18,872 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి తెలిపారు.జాతర సందర్భంగా మత్స్య గిరింద్ర స్వామి ఆలయంతో పాటు అనుబంధాలయాల్లో ఏర్పాటుచేసిన హుండీలను శనివారం భక్తుల సమక్షంలో ఆలయ ప్రాంగ ణంలో లెక్కించినట్లు పేర్కొన్నారు. హుండీలో భక్తులు వేసిన కానుకలు లెక్కించగా రూ. 4,23,241 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వేలం పాట ద్వారా రూ.6,53,000 వేలు టికెట్ల ద్వారా రూ.2,42,241 తో పాటు 8 గ్రాముల మిశ్రమ బంగారం,290 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్,ఆలయ పూజారులు శేషం మురళీధరాచార్యులు, మాధవాచార్యులు,ధర్మకర్తలు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షల వెల్లువ

**కూకట్ పల్లి/(మేడ్చల్ డిస్ట్రిక్) :** హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ డివిజన్లకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యే కృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు నిరంతరం కృషి చేస్తున్నారని కితాబిచ్చారు.

# పందిట్లో కన్యాదానం.. ఆ వెంటనే గుండెపోటుతో సెలవు



**కామారెడ్డి:** విన్నంతనే షాక్ కు గురయ్యే పరిణామాలు ఇటీవల కాలంలో తరచూ చోటు చేసుకుం టున్నాయి. తాజాగా కామారెడ్డిలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అప్పటివరకు పెళ్లి సందడితో కళకళలాడిన ప్రాంగణం ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకోవటంతో పాటు.. ఏం చేయాలో తోచని పరిస్థితి. హృద యవిదారక ఘటన గురించి తెలిస్తే.. దేవుడా ఇలాంటి కష్టం ఇంకెవరికి కలగనీయొద్దు అనుకోకుండా ఉండలేరు. ఇంతకూ అసలేం జరిగిందంటే..కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన 56 ఏళ్ల కుడిక్యాల బాల్ చంద్రం తన వృత్తిలో భాగంగా కామారెడ్డిలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య.. ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తె కనకమహాలక్ష్మికి బెంగళూరుకు చెందిన రాఘవేంద్రతో వివాహం జరిపించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం జంగంపల్లి శివారులోని ఒక కల్యాణమండపాన్ని బుక్ చేశారు ఘనంగా పెళ్లి ఏర్పాట్లు చేశారు.బంధుమిత్రులతో కళకళలాడుతున్న పెళ్లిపందిట్లో కూతుర్ని కన్యాదానం చేశారు బాల్ చంద్రం. కాసేపటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పెళ్లి పందిట్లోనే కుప్పకూలిపోయారు. దీంతో ఆందోళనకు గురైన వారు.. ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. దీంతో.. అప్పటివరకు పెళ్లి సందడితో కళకళలాడుతున్న వేదిక.. ఒక్కసారిగా విషాదంతో నిండిపోయింది. ఊహించని పరిణామం అక్కడి వారందరిని షాక్ కు గురి చేసింది.

# ప్రభుత్వ భూముల మేటర్... వైసీపీ ఎమ్మెల్యే ఫ్యామిలీకి పిలుపు!

**అన్నమయ్య జిల్లా:** అన్నమయ్య జిల్లా రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి సంబంధించిన కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. పలు ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు! ఈ సమయంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో ఈ విషయం వైరల్ గా మారింది.అవును... వైసీపీ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, తన కుటుంబ సభ్యులు, బినామీల పేరిట భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఫిర్యాదులు అందాయని అంటున్నారు. దీంతో.. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో.. నేడు ఆకేపాటి కుటుంబం జాయింట్ కలెక్టర్ ఎదుట విచారణకు హాజరు కానున్నారు.వివరాల్లోకి వెళ్తే... అన్నమయ్య జిల్లా ఆకేపాడు, మందపల్లి రెవెన్యూ గ్రామాల్లో పలు ఎకరాల ప్రభుత్వ భూముల్ని వైసీపీ హయాంలో ఆ పార్టీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన కుటుంబ సభ్యుల పేరుతో దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అంటున్నారు.ఇందులో భాగంగా.. ప్రభుత్వ భూములను ముందుగా ఎస్సీ, ఎస్టీల పేరిట రాయించి, ఆ తర్వాత వాటిని తన పేరిట రాయించుకునేవారని కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయని చెబుతున్నారు. ఈ భూముల్లో ఉన్న కాలనీలను ఖాళీ చేయించి, స్కూలు నిర్మాణం చేపట్టి, అనంతరం దాన్ని తన ఆధీనంలో ఉంచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అంటున్నారు.



ఈ క్రమంలో ఆ భూముల్లో తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారి పేరిట టీటీడీ నిధుల ద్వారా కల్యాణ మండపం నిర్మించారని.. ఆకేపాడులో సర్వే నెంబర్ 56/1లో సుమారు 1.5 ఎకరాల భూమిని రాయించుకున్నారని.. ఈ క్రమంలో కల్యాణ మండపం ఉన్న భూమిని భార్య జ్యోతి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని చెబుతున్నారు.ఈ నేపథ్యంలోనే గతంలోనూ కొంత భూమిని తన కుటుంబ సభ్యుల పేరిట రాయించుకోగా.. సీ.సీ.ఎల్.ఏ. జోక్యం చేసుకుని రద్దు చేసిందని చెబుతున్నారు. ఈ రద్దు సమయంలోనే కొన్ని సర్వే నెంబర్లు తప్పిపోగా.. ఆ భూములను తనతో పాటు తన భార్య, తమ్ముడు, మరదలు పేరిట పరస్పరం భూముల్ని బదలాయించుకుంటూ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పుకొస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కుటుంబ సభ్యులు నేడు జాయింట్ కలెక్టర్ ఎదుట విచారణకు హాజరు కానున్నారని తెలుస్తోంది.

# చెత్త పన్నుపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!



**ఆంధ్రప్రదేశ్ :** గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పను వేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నిర్ణయంపై అప్పట్లో కూటమి నేతలు వైసీపీ సర్కార్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారం లోనూ అది కీలక అస్త్రంగా మారింది. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది.అవును... చెత్తపై పన్ను విషయం గత ప్రభుత్వ హయాంలో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. 2024 డిసెంబర్ 31 నుంచి చెత్త పన్ను రద్దు అమల్లోకి వచ్చినట్లు మున్సిపల్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

ఈ సందర్భంగా.. చెత్త పన్ను వసూళ్లను నిలిపివేస్తూ గత ఏడాది డిసెంబర్ లో కూటమి సర్కార్ తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమోదించింది. దీనికి గవర్నర్ అనుమతితో ఇటీవలే గెజిట్ విడుదలైంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది.ఇందులో... చెత్త పన్ను వసూళ్లకు అవకాశం కల్పిస్తూ ఏపీ మున్సిపల్ చట్టం 1965లో చేర్చిన సెక్షన్ 170-బి, మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955లోని సెక్షన్ 491-ఏ ను తొలగిస్తున్నట్లు ప్రభుతం పేర్కొంది. దీంతో.. ఇకపై ఏపీలో చెత్తపై పన్ను ఉండదు!కాగా... నవంబర్ 2021లో ప్రజల నుంచి వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వసూలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో సుమారు రూ.187.02 కోట్ల మేర వసూలు చేసింది. దీనిపై కూటమి పార్టీలు తీవ్ర విమర్శలు చేశాయి.. అయినప్పటికీ జగన్ సర్కార్ పరిగణలోకి తీసుకోలేదు.. ఎన్నికల ప్రచారంలోనూ ఇది కీలకంగా మారింది.

# దేశంలోనే యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురం రికార్డు..



**యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దబడిన యాదగిరి శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో మహా కుం భాభిషేక సంరక్షణ మహోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. అయితే ఈ నెల 23వ తేదీన దేవస్థానంలో ఇటీవల కాలంలో చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహా కుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు.యాదగిరి గుట్ట మహా కుంభాభిషేకానికి కేసీఆర్ కు ఆహ్వానంఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట దేవాలయాన్ని పునర్ని ర్మాణం చేసి అత్యంత సుందరంగా తీర్చి దిద్దిన నాటి సీఎం కేసీఆర్ ను కూడా ఆహ్వానించారు. ఫిబ్రవరి 21వ తేదీన యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ నిర్వహణ అధికా రులతో కూడిన బృందం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఇదే సమయంలో మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే కెసిఆర్ ను కోరారు.

# ఫైబర్ మంటలు.. చైర్మన్ వర్సెస్ ఎండీ.. సర్కారు సపోర్టు ఎవరికి?



**ఆంధ్రప్రదేశ్ :** ఏపీ ఫైబర్ నెట్ లో చైర్మన్ జీవీ రెడ్డి, ఎండీ దినేశ్ కుమార్ మధ్య వివాదంతో కూటమి ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిపోయిందనే టాక్ వినిపిస్తోంది. ఈ ఇష్యూలో ఎవరిని సపోర్టు చేయాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో సీనియర్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ప్రభుత్వం రంగంలోకి దింపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక వంటి ఫైబర్ నెట్ పై గతం నుంచి ఎన్నోవివాదాలు ఉన్నాయి. ప్రతి ఇంటికి చవక ధరకే ఇంటర్నెట్, టీవీ, ఫోన్ సౌకర్యం కల్పించేందుకు చంద్రబాబు 3.0 ప్రభుత్వంలో ఫైబర్ నెట్ తీసుకువచ్చారు. వైసీపీ పాలనలో ఫైబర్ నెట్ ను నిర్లక్ష్యం చేయడంతో అప్పుల ఊబిలో కూరుపోయింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు 4.0 సర్కారులో ఫైబర్ నెట్ కు పూర్వ వైభవం తెద్దామని భావించారు. కానీ, సంస్థను జోడెద్దుల్లా నడపాల్సిన చైర్మన్, ఎండీ మధ్య అనూహ్యంగా వివాదం తలెత్తడం ప్రభుత్వ పెద్దలకు తలనొప్పిగా మారింది.ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డికి సబ్జెక్టు మీద మంచి పట్టుఉంది. ఉన్నత విద్యావంతుడైన జీవీ రెడ్డి తనపై నమ్మకంతో చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చాలని ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఫైబర్ నెట్ ప్రక్షాళనకు అనేక అడుగులు వేశారు జీవీ రెడ్డి. ఆయనకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహకరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ కూడా జీవీ రెడ్డిని ప్రోత్సహించారు. అయితే తన ప్రయత్నాలకు అధికారులు గండి కొడుతున్నారని రగిలిపోతున్న జీవీ రెడ్డి.. మీడియా సాక్షిగా బరెస్ట్ కావడం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందంటున్నారు. ప్రభుత్వంలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన విషయాన్ని రచ్చ చేయడంపై ప్రభుత్వానికి షాక్ ఇచ్చినట్లైంది. అయితే చైర్మన్ జీవీ రెడ్డి నిబద్ధత, పార్టీ పట్ల అంకితభావం వల్ల ఆయనను ఏమీ అనలేకపోయింది. ఎండీ దినేష్ కుమార్ పై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం తరఫున మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారని చెబుతున్నారు. నిన్న మంత్రి జానర్దన్ రెడ్డితో జీవీ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించడంతో ఆయన ఈ విషయాన్ని సీఎంకి నివేదిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు ఐఏఎస్ అధికారి, ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్ ను కూడా మంత్రి వివరణ కోరారు. అయితే తనపై చైర్మన్ చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు కొంత సమయం కావాలని ఆయన మంత్రిని కోరినట్లు చెబుతున్నారు. ఐఅండ్ఐ కార్యదర్శి యువరాజుతో కలిసి మంత్రిని కలిసిన ఎండీ దినేష్ కుమార్ చైర్మన్ చేసిన ఆరోపణలకు తాను బాధ్యుడిని కానని మౌఖికంగా చెప్పినట్లు తెలుస్తోంది. జీఎస్టీ, ఆదాయ పన్ను వ్యవహారాలను కన్సల్టెన్సీ చూస్తుందని, అందులో తన పాత్ర ఏమీ ఉండదని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఎండీ ఏం చెప్పాలన్నా లిఖితపూర్వకంగా ఇవ్వాలని మంత్రి సూచించినట్లు చెబుతున్నారు.అయితే ఫైబర్ నెట్ వివాదం ఏపీ ప్రభుత్వంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒకపక్క పార్టీ నేత, మరోవైపు ఐఏఎస్ అధికారి ఉండటంతో భిన్నా భిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చైర్మన్ ఆదేశాలను ఎండీ పాటించకపోవడం కరెక్టు కాదని కొందరు అంటుంటే.. తమ అధికారాలను గుంజుకునే ప్రయత్నం చేస్తే ఎలా ఆమో దిస్తామంటూ ఐఏఎస్ వర్గాలు వాదిస్తున్నట్లు చెబుతున్నారు. విషయం ఏదైనా అంతర్గతంగా చర్చించాల్సిది పోయి ఇలా నేరుగా మీడియాకు ఎక్కడం కరెక్టు కాదని ఐఏఎస్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు.కాగా, ఫైబర్ నెట్ వివాదం కూటమి సర్కారులో సెగలు పుట్టిస్తోంది. రాష్ట్రంలో ఫైబర్ నెట్ ఒక్కటే కాకుండా పలు కార్పొరేషన్ వ్యవహారాల్లో ఈ తరహా వివాదాలు రేగుతున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని అంటున్నారు. యువకుడు, విద్యావంతుడు, పైగా న్యాయవాది అయిన జీవీ రెడ్డి ఈ విషయంలో బహిరంగంగా స్పందించడంతో మిగిలిన చైర్మన్లు కూడా తమ బాధలను పార్టీ దృష్టికి తీసుకువెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమకు పదవులిచ్చినా, అధికారం లేకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని కొందరు వాపోతున్నారంటున్నారు. మరోవైపు ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి విమర్శలు చేసిన ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మనుగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది అక్టోబరులో విజయవాడలో డ్రోన్ ప్రదర్శన నిర్వహించి ఐదు గిన్నిస్ రికార్డులు నమోదు చేశారు. ఈ సమయంలో ఐఏఎస్ దినేష్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. అయితే ఫైబర్ నెట్ వ్యవహారంలో ఆయన సహకరించడం లేదన్న ఆరోపణలతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. గతంలో సీఎం ప్రశంసలు అందుకున్న అధికారి.. ఇలా ఎందుకు చేస్తున్నారంటూ ఆరా తీస్తోంది. ఏదిఏమైనా ఈ వివాదం మరింత ముదరకముందే తెలుస్తోంది.

# ఏపీకి టెస్లా.. ప్రపంచ కుభేరుడికి ఆఫర్లే.. ఆఫర్లు..

**అమెరికా:** ప్రపంచ కుభేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ఈవీ కార్ల కంపెనీ టెస్లా కోసం దేశంలో పలు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబైల్లో కొన్ని స్థలాలు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ స్థలాలు అవుట్ లెట్ల కోసమేనంటూ టెస్లా ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతున్న సంస్థ ఇప్పటికే నియామకాల ప్రక్రియ మొదలు పెట్టింది. దీంతో టెస్లా కంపెనీ ప్లాంట్ ను దక్కించుకునేందుకు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర చురుగ్గా పావులు కదుపుతుండగా, టెస్లాను ఏపీకి రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ద్వారా ఓ సారి టెస్లా ప్రతినిధులతో చర్చించిన ఏపీ ప్రభుత్వం.. ఈవీ కార్ల కంపెనీ స్థాపనకు ఏపీ అనుకూలంగా ఉంటుందని తాజాగా మరో లేఖ రాసింది. అంతేకాకుండా ఆ సంస్థను ఏపీకి రప్పించేందుకు భారీ ఆఫర్లు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమెరికాకు చెందిన దిగ్గజ ఎటక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా. ప్రస్తుతం అమెరికా నుంచే ఈ కార్లు దిగుమతు అవుతున్నాయి. అయితే దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉండటం వల్ల టెస్లా కార్ల ధర ఎక్కువగా ఉంటోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం భారత్ లో అధిక దిగుమతి సుంకాలు వల్ల తమ ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నామని ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇక కార్ల మార్కెట్ కు దేశంలో ఎక్కువ అవకాశాలు ఉండటంతో స్థానికంగా పరిశ్రమ స్థాపించి ఉత్పత్తి చేస్తే భారత మార్కెట్లో పుంజుకోవచ్చని టెస్లా భావిస్తోంది. దీంతో దేశంలో ప్లాంట్




ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తోంది. అయితే టెస్లా పరిశ్రమ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నందున దేశంలో పలు రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.టెస్లాను తమ రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తే అన్ని వనరులు సమకూరుస్తామని మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలు ఒత్తిడి చేస్తున్నట్లు పారిశ్రామిక వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే ఈ రెండు రాష్ట్రాలను వెనక్కి నెట్టేస్తూ ఏపీ ఈ రేసులోకి దూసుకొచ్చిందని చెబుతున్నారు. టెస్లా యాజమాన్యాన్ని టెంప్ట్ చేసేలా ఏపీ ప్రభుత్వం పలు ఆఫర్లు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అమెరికా నుంచి దిగుమతుల కోసం టెస్లాకు ఏకంగా ఓ పోర్టు అప్పగిస్తామని ప్రతిపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. టెస్లా ప్లాంట్ ను రాష్ట్రానికి తెచ్చేందుకు గత ఏడాది నుంచే ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెబుతున్నారు. గత అక్టోబరులో అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ టెస్లా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారని గుర్తు చేస్తున్నారు.టెస్లాను ఏపీకి రప్పించేందుకు రాష్ట్ర ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఈడీబీ) అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతోంది. రాష్ట్రానికి పోర్ట్ కనెక్టివిటీ ఉండటంతో సముద్ర మార్గం ద్వారా టెస్లా దిగుమతులు, ఎగుమతులకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం సూచిస్తోందని చెబుతున్నారు. అంతేకాకుండా దేశంలో ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో గిరాకీ ఉంది. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న ఈవీ కార్లలో 60 శాతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనే ఉన్నాయని అంటున్నారు. దీంతో దక్షిణాదిలో టెస్లా ప్లాంట్ ప్రారంభిస్తే దేశంలో వేగంగా ఉనికిని చాటుకునే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం సలహా ఇస్తోంది. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్నివనరులు సమకూర్చుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రతిపాదిస్తోంది. ఏపీ ఆఫర్లతో ఇతర రాష్ట్రాలు వెనకడుగు వేస్తున్నాయని చెబుతున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి పెట్టుబడుల వేటకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. కొద్దిరోజుల్లో ఈ పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండోలో పరిష్కరిస్తోంది. ఈ నేపథ్యంలో టెస్లాను కూడా ఏపీలో పెట్టేలా ఒత్తిడి చేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో తనకు ఉన్న పలుకుబడిని ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకుంటున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చంద్రబాబు మాటకు ప్రధాని మోదీ కూడా అధిక ప్రాధాన్య మిస్తుండటంతో టెస్లా ఏపీకి వచ్చే అంటున్నారు.

# పవార్ కుర్చీ లాగినా.. వేసినా.. నీళ్లు తాగించినా అది మోదీకే సాధ్యం

**మహారాష్ట్ర:** ప్రస్తుతం దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ ఎవరంటే ముందుగా చెప్పాల్సిన పేరు శరద్ పవార్.. 38 ఏళ్లకే మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రానికి సీఎం అయిన ఘనత ఆయనది. సోనియా గాంధీ విదేశీయతను ప్రశ్నించి.. సొంత పార్టీ పెట్టుకుని.. ఆపై 25 ఏళ్లుగా అదే పార్టీతో పొత్తు పెట్టుకున్న చాణక్యం శరద్ పవార్ సొంతం. కచ్చితంగా ప్రధాని పదవి దక్కుతుందని ఆశించి విఫలమై.. కేంద్ర మంత్రి పదవితో సరిపెట్టుకున్న సమర్థత ఆయనది.అలాంటి శరద్ పవార్ ఇప్పుడు 83 ఏళ్ల వయసులో రాజకీయ జీవిత చరమాంకంలో ఉన్నారు. ఏడాదిన్నర కిందట ఆయన పార్టీ ఎన్సీపీ నిలువునా చీలిపోవడం.. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయంతో శరద్ పవార్ ఇక తప్పుకొంటారనే అనుకుంటున్నారు. కాగా.. ఎప్పుడు ఎలా నడుచుకోవాలో కూడా శరద్ పవార్ కు బాగా తెలుసని అంటారు. అలాంటి పెద్ద పవార్ తదుపరి ఏం చేయనున్నారనే ఆసక్తి నెలకొంది.మహారాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలున్నాయి. వీటిలో ఉనికి చాటుకోవడం ఎన్సీపీ (శరద్ పవార్)కి అవసరం. అలాంటి సమయంలో రాష్ట్ర రాజకీయాలు శరద్ కు అనుకూలంగా మారుతున్నాయి. అధికార మహాయుతిలో అభిప్రాయ భేదాలు శరద్ పవార్ కు కొత్త స్నేహహస్తం చాస్తున్నాయి. గత వారం మహారాష్ట్రలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రత్యర్థి శిబిరాల నాయకులు కలుసుకోవడమే ఆ విశేషం.తాజాగా శుక్రవారం ఢిల్లీలో అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. విజ్ఞాన్ భవన్ లోని వేదికపై శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి కాస్త ఇబ్బంది పడగా ప్రధాని మోదీ ఆయనకు సాయం చేశారు. ఆ తర్వాత తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి శరద్ పవార్ కు



అందించారు. ఈ సీన్ ను చూసిన అక్కడున్నవారంతా చర్చించుకోవడం మొదలుపెట్టారు. దీనికిముందు శరద్ పవార్ తన ప్రసంగంలో మోదీని ప్రశంసించడం గమనార్హం. మరాఠీకి ప్రాచీన భాష హోదా ఇవ్వడంలో ప్రధాని పాత్ర కీలకమని కొనియాడారు. ఇలా మాట్లాడిన అనంతరమే పవార్ కుర్చీలో కూర్చొనేందుకు మోదీ సాయపడడం గమనార్హం.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీజేపీకి సైద్ధాంతిక మార్గదర్శి అయిన ఆర్ఎస్ఎస్ ను శరద్ పవార్ తెలిసిందే.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిజమా? అబద్ధామా? గ్రూప్-2పై క్లారిటీ ఇదే...



**హైదరాబాద్:**గ్రూప్-2 పరీక్షలు వాయిదా అంటూ కొందరు.. లేదు లేదు యథా యథంగా పరీక్ష జరుగుతుందని మరికొందరు ప్రచారం చేస్తుండటంతో గ్రూప్-2 పరీక్షలపై తీవ్ర గందరగోళం కొనసాగుతోంది. ప్రధాన పత్రికల్లో కూడా ఈ అంశంపై భిన్నమైన కథనాలు, వార్తలు వెలువడుతుండటం మరింత అయోమయానికి గురిచేస్తోందని అంటున్నారు. ఫిబ్రవరి 23 ఆదివారం గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాల్సివుంది. మరో 24 గంటల్లో పరీక్ష జరుగుతుందనగా, పరీక్ష వాయిదా అంటూ తొలుత విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఖండిస్తూ పరీక్షలు యథాతథం జరుగుతాయని మరో ప్రకటన ప్రచారంలోకి వచ్చింది. అయితే ఏపీపీఎస్సీ అధికారిక ట్విటర్ అకౌంట్ లో ఈ విషయమై ఎలాంటి సమాచారం లేకపోయినా, ఏపీపీఎస్సీ అధికారిక వైబ్ సైట్ లో మాత్రం పరీక్షలు యథాతథంగా జరుగుతాయని స్పష్టమైన ప్రకటన చేసింది.పరీక్ష వాయిదా అంటూ ప్రచారం జరుగుతున్న సమయంలో ఏపీపీఎస్సీ ఆగమేఘాలపై స్పందించింది. తప్పుడు ప్రచారాన్ని ఖండించడమే కాకుండా, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన సోషల్ మీడియాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి ఓ ప్రకటన విడుదల చేశారు. వాస్తవానికి పరీక్షలను వాయిదా వేయాలని చాలా మంది అభ్యర్థులు కోరుతున్నారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయలంటూ కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా, పరీక్షలను నిలిపివేయడానికి నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యాంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. 2023 డిసెంబర్ 7న జారీ చేసిన ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ సుప్రీం తీర్పు, ఏపీ ప్రభుత్వ జీవో 77కి విరుద్ధంగా ఉందని అభ్యర్థులు వాదిస్తున్నారు.సింగిల్ జడ్జి ఆదేశాలపై స్టే విధించాలని కోరుతూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును అభ్యర్థించారు. అయితే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారా పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది. పోస్టులు, జోన్ లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సివుంటుందని స్పష్టం చేసింది. ఈ విషయంలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని గతంలో మంత్రి నారా లోకేశ్ కూడా హామీ ఇచ్చారు.

# లేఅవుట్ లో కాల్చిన శవం... తప్పుడు పనికి భార్యభర్తల పరిష్కారం!



**ఆంధ్రప్రదేశ్ :**ఈ నెల తొమ్మిదో తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన అప్పన్నదొర అనే వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో.. అతని కుమారుడు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 19న ఓ లేఅవుట్ లో శవాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించాయి. అది తన తండ్రిదేనని కుమారుడు గుర్తించాడు. ఈ సమయంలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది.అవును... తన తండ్రి కనిపించడం లేదని కుమారుడు చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు ఓ లేఅవుట్ లో శవాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించాయి. అక్కడ లభించిన కొన్ని వస్తువుల ఆధారంగా అది తన తండ్రిదేనని కుమారుడు గుర్తించాడు. కూపీలాగితే ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఆ వివరాలేమిటనేది ఇప్పుడు చూద్దామ్! పెందుర్తి లోని బీసీ కాలనీకి చెందిన అప్పన్నదొర అనే వ్యక్తి ఊరూరా తిరుగుతూ పూజలు చేస్తుంటాడు. ఈ సమయంలో నేరెళ్లవలస ప్రాంతానికి చెందిన చిన్నారావు దంపతులు ఇటీవల ఎల్వీ పాలెంలో కొత్తగా అద్దెకు వచ్చారు. ఈ సమయంలో.. ఆ ఇంటి సమీపంలోని టీ షాపు యజమాని తిరుపతమ్మతో వారికి పరిచయం ఏర్పడింది.అయితే.. ఆ టీ షాపుకు ప్రతీ మంగళ, ఆదివారాల్లో అప్పన్న దొర వెళ్తుండేవాడు. ఈ సమయంలో.. అతడు సమస్యల నుంచి ఉపశమనం కోసం పుజలు చేస్తుంటాడని తిరుపతమ్మ ద్వారా చిన్నారావు భార్య మౌనిక తెలుసుకుంది. అనంతరం అప్పన్న దొరను సంప్రదించింది. దీంతో.. మీకు నాగ దోషం ఉందని అప్పన్నదొర చెప్పాడు.అనంతరం దాని విరుగుడుకు తాను పూజలు చేస్తానని చెప్పి చిన్నారావు ఇంటికి వెళ్లాడు. ఈ సమయంలో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను బలవంతంగా లోబరుచుకున్నాడట అప్పన్న. అనంతరం.. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే.. తనకున్న శక్తులతో నాశనం చేస్తానని బెదిరించాడట.దీంతో... తీవ్ర ఆందోళన చెందిన మౌనిక.. జరిగిన విషయాన్ని తన భర్త చిన్నారావుకు చెప్పింది. దీంతో... తీవ్ర కోపోద్రిక్తుడైన చిన్నారావు.. అప్పన్నను హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. దానికోసం ఓ బటన్ నైఫ్ కూడా సిద్ధం చేసుకున్నాడు. ఇక ప్లాన్ లో భాగంగా... తన తల్లికి ఆరోగ్యం బాగాలేదని.. పూజ చేయాలని అప్పన్నకు కాల్ చేశాడు చిన్నారావు.దీంతో... ఈ నెల 9న తన వద్దకు వచ్చిన అప్పన్నదొరను బైక్ పై ఎక్కించుకుని.. ఉప్పాడలో ఉన్న తన తల్లి వద్దకు అని చెప్పి బయలుదేరాడు చిన్నారావు. ఈ సమయంలో గ్రావెల్ దారిలో తీసుకెళ్తూ మార్గమధ్యలో గంభీరం గెడ్డ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు లేఅవుట్ లోని షెడ్డు వద్దకు తీసుకెళ్లి అప్పన్నను కత్తితో పొడిచి హత్య చేశాడు చిన్నారావు.ఈ విషయాన్ని పద్మనాభం సర్కిల్ ఇనిస్పెక్టర్ వాసు నాయుడు వెల్లడించారు. ఇలా అప్పన్నను హతమార్చే క్రమంలో చిన్నారావు వేలికి గాయమవ్వడంతో.. అతడు నేరుగా కేజీహెచ్ కు వెళ్లి చికిత్స పొందాడు. తిరిగి మంగళవారం తెల్లవారుజామున తన భార్యతో కలిసి పెట్రోల్ తీసుకుని అప్పన్న మృతదేహం వద్దకు వెళ్లాడు.ఈ సమయంలో అప్పన్నదొర మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పటించారు చిన్నారావు దంపతులు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో.. దంపతులిద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించే సరికి ఈ అసలు విషయం వెలుగులోకి వచ్చిందని సీఐ తెలిపారు. వీరిరువురినీ రిమాండ్ కు తరలించారు.

# 20 నెలలుగా శాఖనే లేని మంత్రి.. ఇదేం విడ్డూరం సామీ!



**పంజాబ్:**పంజాబ్ లో ముక్కున వేలేసుకునే ఓ సంఘటన చోటుచేసుకుంది. అసలు శాఖనే లేకుండా 20 నెలలుగా ఓ మంత్రిని ఆ స్థానంలో కూర్చుండబెట్టారు. వింత ఏంటంటే.. ఆ మంత్రి ఆ శాఖలోకి కనీసం తొంగి చూడలేదు. ఉందా? అని కూడా వెళ్లి సమీక్షలు చేయలేదు. ఇలా పంజాబ్ ప్రభుత్వంలో ఓ మంత్రి ఎంత డమ్మీగా వ్యవహారించారా? అన్న విషయం ఆఖరుకు వాళ్లే గుర్తు పెట్టి నాలుక కరుచుకున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నారు. కానీ విషయం బయటకు పొక్కి నవ్వుల పాలయ్యారు.ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, పంజాబ్ క్యాబినెట్ మంత్రి కుల్దీప్ సింగ్ ధాలి వాల్ కు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక.. రెండు శాఖలను కేటాయించారు. కానీ సమస్య ఏమిటంటే, వాటిలో ఒకటి అసలు లేదని తేలింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వం దీనిని గుర్తించడానికి , అధికారికంగా సవరణలు చేయడానికి దాదాపు 20 నెలలు పట్టింది.పంజాబ్ ప్రభుత్వం మంత్రి కుల్దీప్ సింగ్ ధాలి వాల్ కు కేటాయించిన పరిపాలనా సంస్కరణల శాఖ “అస్థిత్వంలో లేదని” ప్రభుత్వం అంగీకరించింది. ధాలి వాల్ ఇప్పుడు కేవలం ఎన్నారై వ్యవహారాల శాఖను మాత్రమే నిర్వహిస్తారు. మొదట్లో ఆయనకు వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ బాధ్యతలు అప్పగించారు. కానీ 2023 మేలో జరిగిన క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణలో ఆ బాధ్యతలు తొలగించబడ్డాయి. అనంతరం ఆయనకు ఎన్నారై వ్యవహారాల శాఖతోపాటు పరిపాలనా సంస్కరణల శాఖ బాధ్యతలను అప్పగించారు.2024 సెప్టెంబర్లో మరోసారి క్యాబినెట్ మార్పుల సమయంలో కూడా ధాలి వాల్ కు ఈ రెండు శాఖలను కొనసాగించారు. అయితే, పరిపాలనా సంస్కరణల శాఖ అసలు లేనిదని ఇప్పుడే బయటపడింది.ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. దాదాపు రెండు సంవత్సరాల పాటు లేని శాఖను ఒక మంత్రి ఎలా నడిపారని ప్రశ్నించింది. “ఆప్ పంజాబ్ పాలనను ఓ వాడివేడి జోకుగా మార్చేసింది! 20 నెలల పాటు ఆప్ మంత్రి లేని శాఖను నడిపారు! దాదాపు 20 నెలల పాటు ముఖ్యమంత్రి కూడా ఒక మంత్రి లేనిపోనిది శాఖను నడిపిస్తున్నాడనే విషయం గ్రహించలేకపోయారు,” అని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి విమర్శించారు.“ఒక లేని శాఖలో 20 నెలలపాటు పని చేయడం ద్వారా పంజాబ్ ప్రభుత్వంలో ఎంతటి గందరగోళం ఉందో ఊహించవచ్చు. అర్వింద్ కేజ్రీవాల్ ఓ మోసగాడు, అతన్ని ప్రజా జీవితంలో నుండి నిషేధించాలి” అని బీజేపీ నేత అమిత్ మాల్వీయ ట్వీట్ చేశారు.అమెరికా అక్రమ భారతీయ వలసదారులను వెనక్కి పంపడం ప్రారంభించినప్పటి నుండి, ఫిబ్రవరి 5న అమృతసర్‌కు అమెరికా నుంచి వచ్చిన అక్రమ వలసదారులను స్వీకరించాల్సిన పరిస్థితుల్లో ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి ధాలి వాల్ వార్తల్లో నిలుస్తున్నారు.

# ఆ 22 మంది భారత జాలర్లకు గుడ్ న్యూస్!



**పాకిస్థాన్ :**ప్రస్తుతం భారతదేశానికి చెందిన సుమారు 180 మంది మత్స్యకారుల శిక్షా కాలం పూర్తైనప్పటికీ.. పాకిస్థాన్ జైళ్లలోనే మగ్గుతున్నారనే విషయం తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. వారి విడుదలకు పాక్ అధికారులు పలు కారణాలతో ఆలస్యం చేస్తూ వస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది!అవును... శిక్షాకాలం పూర్తైనప్పటికీ పాకిస్థాన్ జైల్లోనే మగ్గుతున్న భారతీయ మత్స్యకారుల విషయం ఇటీవల తెరపైకి వచ్చి తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో... పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. వారి శిక్షాకాలం పూర్తవ్వడంతో కరాచీలోని మాలిర్ జైలు నుంచి బయటకువచ్చారని తెలుస్తోంది.వీరందరినీ ఈ రోజు (శనివారం – ఫిబ్రవరి 22) భారత్ కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో... భారత జాలర్ లకు ‘ఈది’ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించిందని చెబుతున్నారు. ఇందులో భాగంగా.. వారు కరాచీ నుంచి లాహోర్ కు వెళ్లడానికి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసిందని చెబుతున్నారు.ఈ సమయంలో ఈది సంస్థే వీరందరికీ ప్రయాణఖర్చులు, కొంత నగదుతో పాటు కొన్ని బహుమతులు అందించిందని చెబుతున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ‘ఈది’ ఫౌండేషన్ ఛైర్మన్ ఫైజల్ ఈది... ఎటువంటి దురుద్దేశం లేకుండా అంతర్జాతీయ జలాల సరిహద్దులను పొరపాటున దాటినవారిపై దయతో వ్యవహరించాలని అన్నారు.

# సెకీ డోంట్ వర్రీ.. ఏపీఈఆర్సీ సెన్సేషన్ రిపోర్టు!



**అమెరికా:**సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ (సెకీ) నుంచి విద్యుత్ కొనుగోలుకు గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందానికి ఏపీఈఆర్సీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెకీ ఒప్పందాలపై ఇటీవల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఆదానీ సంస్థకు మేలు చేసేం దుకు సెకీతో ఒప్పందాలు జరిగాయని, అంతేకాకుండా అదానీ సంస్థ నుంచి లంచాలు తీసుకున్నారని ఇటీవల వార్తలు వెలువడ్డాయి. దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకోగా, తాజాగా సెకీ ఒప్పందం సక్రమమేనంటూ విద్యుత్ నియంత్రణ మండలి ఆమోదముద్ర వేయడం చర్చనీయాంశంగా మారింది.సెకీ ఒప్పందం అంతా నిబంధనలు మేరకే జరిగిందని, ఆ ఒప్పందాలను రద్దు చేయడం సాధ్యం కాదని విద్యుత్ నియంత్రణ మండలి స్పష్టం చేసింది. అదేవిధంగా డిస్కమ్లు విద్యుత్ సేకరణ ప్రణాళికకు ఆమోదముద్ర వేసిన ఏపీఈఆర్సీ ఈ ఏడాది నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు అనుమతి ఇచ్చింది.సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ నుంచి యూనిట్ రూ. 2.49 చొప్పున ఏడు వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు గత ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పాతికేళ్లపాటు వ్యవసాయ అవసరాల కోసం రైతులకు నిరంతర విద్యుత్తు అందజేయడం కోసం ప్రభుత్వం సెకీతో ఒప్పందం కుదుర్చుకుంది. 2021 డిసెంబర్ 1న ఈ ఒప్పందం జరిగింది.అయితే ఈ ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆదానీ సంస్థ భారీగా లంచాలు ఇచ్చిందని అమెరికా దర్యాప్తు సంస్థలు అక్కడి కోర్టులో అభియోగాలు నమోదు చేశాయి. దీంతో సెకీతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై గత ప్రభుత్వ పెద్దలు వివరణ ఇచ్చినా, రాజకీయంగా పెద్ద దుమారమే జరిగింది. అయితే సెకీ కేంద్ర ప్రభుత్వ సంస్థ కనుక, ఈ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. చివరికి అన్నీ నిబంధనల ప్రకారమే జరిగిందని తేలడంతో ఈ వివాదం సమసిపోయినట్లైంది.

# ఆ ముగ్గురు ఐపీఎస్ లకు షాకిస్తూ కేంద్ర హెూం శాఖ ఆదేశాలు!


**కరీంనగర్ :**తెలంగాణలో పని చేస్తున్న ముగ్గురు ఐపీఎస్ లకు ఊహించని రీతిలో ఎదురుదెబ్బ తగిలింది. ఏళ్లకు ఏళ్లుగా వారు వినిపిస్తున్న వాదనల్ని పక్కన పెట్టేసిన కేంద్ర హెూంశాఖ తాజాగా విస్పష్ట ఆదేశాలు జారీ చేసింది. దాని సారాంశం ఏమంటే.. తక్షణమే ఏపీకి వెళ్లి రిపోర్టు చేయాలని. దీంతో సీనియర్ ఐపీఎస్ లకు ఏపీకి వెళ్లక తప్పనిపరి పరిస్థితి. దీంతో.. వారేం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.పేరుకే ఏపీ క్యాడర్.. విభజన నాటి నుంచి తెలంగాణలోనే కొనసాగుతున్నారు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు. వారు.. తెలంగాణ రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీ కుమార్ (1990), తెలంగాణ పోలీస్ అకాడమీ



డైరెక్టర్ అభిలాష బిస్త్ (1994).. కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి (2011). ఈ ముగ్గురిలో ఒక్క అభిషేక్ మహంతి ఒక్కరే మిగిలిన ఇద్దరి కంటే జూనియర్ గా చెప్పాలి. అంజనీకుమార్ విషయానికి వస్తే ఆయన తెలంగాణ డీజీగా పని చేయటం తెలిసిందే.2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. ఫలితాలు పూర్తిగా వెలువడక ముందే.. నాటి టీపీసీసీ అధినేత రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి.. పుష్పగుచ్చం ఇవ్వటం పెను కలకలంగా మారటం.. అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ డీజీ పదవి నుంచి తప్పుకోవాల్సిన దుస్థితి. ఈ ముగ్గురు ఏపీ క్యాడర్ కు చెందిన వారుగా కేంద్ర హెూం శాఖ గుర్తించింది.నిజానికి విభజన వేళ నుంచే.. వీరిని ఏపీకి కేటాయించారు. అయితే.. ఆ కేటాయింపులపై వారు అభ్యం తరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముగ్గురు డోపీపీటీ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్) నిర్ణయాన్ని సవాలు చేస్తూ క్యాట్ ను ఆశ్రయించారు. అనంతరం వీరి వ్యవహారంపై డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫా ర్సు మేరకు ఈ ముగ్గురు ఐపీఎస్ లను ఏపీలో రిపోర్టు చేయాలని కేంద్ర హెూం శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. ఈ ముగ్గురు తెలంగాణను వదిలి ఏపీకి వెళ్లాల్సి ఉంటుంది.

# నిబంధనలు అతిక్రమించారు.. వివేకా హత్య కేసులో కీలక అప్డేట్

**కడప:**మాజీ మంత్రి వివేకా హత్యకేసు కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరిని కడప జైల్లో బెదిరించారనే ఆరోపణలపై అప్పటి సూపరింటెండెంట్ పై ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. దస్తగిరి ఫిర్యాదుపై విచారణ జరిపించిన ప్రభుత్వం విచారణాధికారి రాహుల్ శ్రీరామ్ నివేదిక ప్రకారం సూపరింటెండెంట్ ప్రకాశ్ కు నోటీసులు జారీ చేశారు. జైలు నిబంధనలు అతిక్రమించి, రిమ్స్ వైద్యులు అందుబాటులో ఉండగా, ప్రైవేటు వైద్యులను జైలులోకి అనుమతించారని, పైగా వివేకా కేసులో అప్రూవర్ దస్తగిరి జైలులో ఉండగా, నిందితుడు కుమారుడైన చైతన్యరెడ్డిని అనుమతించడం ద్వారా జైలు నియమనిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.2019 ఎన్నికలకు ముందు మాజీ మంత్రి వివేకానంద రెడ్డి తన ఇంట్లోనే హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేసిన సీబీఐ పలువురు నిందితులను అరెస్టు చేసింది. అయితే నిందితుడల్లో ఒకరైన షేక్ దస్తగిరి కోర్టు అనుమతితో అప్రూవర్ గా మారారు. ఆ



తర్వాత మరో కేసులో అరెస్టు అయిన దస్తగిరి 2023 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి కడప జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే దస్తగిరి రిమాండ్ లో ఉండగా, వివేకా కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి వైద్యశిబిరం పేరిట కడప సెంట్రల్ జైలుకు వచ్చి దస్తగిరిని బెదిరించినట్లు కొద్ది నెలల క్రితం పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శ్రీరామ జైలులో దాదాపు వారం రోజుల పాటు విచారణ జరిపారు. జైలు సిబ్బంది, ఖైదీలు, వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. స్థానికంగా ప్రభుత్వ వైద్యులు ఉన్నప్పటికీ జైలులోపలకు ప్రైవేటు వైద్యులను అనుమతించడం నిబంధనలు ఉల్లంఘించడమేనని ప్రభుత్వానికి నివేదిక అందినట్లు చెబుతున్నారు.ఓ హత్యకేసులో అప్రూవర్ జైలులో ఉండగా, అదే కేసులో నిందితుడి కుమారుడైన డాక్టర్ చైతన్యరెడ్డిని జైలులోకి అనుమతించడం దుష్ప్రవర్తన కిందకి వస్తుందని విచారణాధికారి ఆరోపించారు. దురుద్దేశంతోనే చైతన్యరెడ్డిని జైలుకు తీసుకువచ్చారని జైలు పరిపాలన నిబంధనలు అతిక్రమించారని నివేదికలో పేర్కొన్నారు. ప్రకాశ్ ప్రస్తుతం నెల్లూరులోని ఏపీ స్టేట్ ట్రైనింగ్ అకాడమీ ఫర్ రీఫార్మేషన్ సర్వీసెస్ ప్రిన్సిపల్ గా ఉన్నారు. ఈ వ్యవహారంలో ప్రకాశ్ పై మూడు అభియోగాలు నమోదు చేశారు. వీటిపై పది రోజుల్లోగా లిఖితపూర్వకంగా లేదా నేరుగా హాజరై సమాధానాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. గడువులోగా సమాధానాలు రాకపోతే తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది.వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీత ఫిర్యాదుతో ప్రభుత్వం ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించింది. కేసులో అప్రూవర్ గా ఉన్న దస్తగిరిని కలిసేందుకు ఉద్దేశపూర్వకంగా అవకాశం కల్పించారని డాక్టర్ సునీత ఆరోపిస్తున్నారు. వైద్య సేవ ముసుగులో జైలుకు వచ్చిన చైతన్యరెడ్డి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. కాగా, సూపరింటెండెంట్ ప్రకాశ్ ఏపీ సివిల్ సర్వీసెస్ ప్రవర్తన నియమావళి-1964లోని నిబంధనలు, ఏపీ కారాగార నియమావళిలోని నిబంధనలు కేంద్ర హెూంశాఖ మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది.అయితే ఈ వ్యవహారంపై ఇప్పటికే సూపరింటెండెంట్ ప్రకాశ్ విచారణాధికారికి తన వివరణ ఇచ్చారు. తాను లేని సమయంలో జైలులోకి డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ రామాంజులరెడ్డి వచ్చారని, రోగులకు వైద్య పరీక్షలు చేశారని వివరించారు. తాను భోజనానికి ఇంటికి వెళ్లిన సమయంలో వారు జైలులోకి ప్రవేశించారని ప్రకాశ్ చెబుతున్నారు. చైతన్యరెడ్డి జైలులోకి వచ్చారని తనకు తెలిసిన వెంటనే జైలుకు వచ్చానని, అయితే ఆ సమయంలో చైతన్యరెడ్డి ఖైదీలను పరీక్షిస్తున్నారని, ఆ సమయంలో ఆపేయమని ఆదేశించడం కరెక్టు కాదని అనుమతించినట్లు ప్రకాశ్ చెబుతున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం అభియోగాలు నమోదు చేయడంతో వివేకా కేసు మరో మలుపు తిరిగినట్లుగా భావిస్తున్నారు.

## నిన్న లిఫ్టులో ఇరుక్కున్న బాలుడు అర్ణవ్ మృతి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం అపార్ట్ మెంట్ లిఫ్ట్‌లో ఇరుక్కుని తీవ్ర గాయా లపాలైన బాలుడు అర్ణవ్ (6) శని వారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రా ణాలు కోల్పోయాడు. రెండున్నర గంట లపాటు నరకయాతన అనుభవించిన బాలుడిని బయటికి తీసి నిలోఫర్ ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. అయితే, అంతర్గతంగా తీవ్ర రక్తస్రావం కావడంతో శనివారం బాలుడు మృతి చెందాడు.ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆగాపురం గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్ కుమార్ కుమారుడు అర్ణవ్.. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్క్ ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడే లిఫ్ట్ గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. అయితే, తాత లగేజీ పెట్టేలోపే లిఫ్ట్ ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడు మధ్యలో బాలుడు ఇరుక్కుపోయాడు. కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కు మొదటి అంతస్తుకు మధ్య లిఫ్ట్ ఆగిపోయింది. అర్ణవ్ లిఫ్ట్-గోడకు మధ్యలో నలిగిపోతూ తీవ్రంగా రోదించాడు.తన మనవడిని కాపాడాలంటూ తాత సమీపంలోని వారిని కేకలు వేసి పిలిచాడు. దీంతో అప్రమత్తమైన అపార్ట్‌మెంట్ వాసులు బాలుడిని రక్షించే ప్రయత్నం చేశారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు.గ్యాస్ కట్టర్‌తో లిఫ్ట్ గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేయడంతోపాటు బాలుడిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు లిఫ్ట్ గోడలను బద్దలు కొట్టారు. దాదాపు 90 నిమిషాలపాటు శ్రమించి బాలుడిని బయటకు తీశారు. వెంటనే అతడ్ని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అయితే, నడుపు, కడుపు భాగానికి తీవ్రగాయాలు కావడంతో బాలుడు అపస్మారక స్థితిలోకి చేరాడు. బాలుడిని కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయింది. లిఫ్ట్, గోడకు మధ్యలో నలిగిపోవడంతో అంతర్గతంగా తీవ్ర రక్తస్రావమైనట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం అర్ణవ్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.

## ఆ జిల్లాలో 7వేల కోళ్ళు మృతి..
### తెలంగాణాలో బర్డ్ ఫ్లూ భయం!

**నల్గొండ :** తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ విస్తరిస్తోంది. గత కొద్దిరోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదలైన బర్డ్ ఫ్లూ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా కోళ్లప్రాణాలు తీస్తోంది. తాజాగా నల్గొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. నల్గొండ జిల్లాలో కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫారంలో సుమారు 7000కోళ్లు చనిపోయాయని తెలుస్తుంది. ఒక్కసారిగా ఇన్ని కోళ్లు చనిపోవడంతో వాటికీ బర్డ్ ఫ్లూ సోకిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఏడు వేల కోళ్ళు మృతి.. లబోదిబో అంటున్న పౌల్ట్రీ ఫారం యజమానికోళ్ల ఫారం యజమానులు చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడిక తీసి మట్టిలో పూడ్చిపెట్టారు. గత కొన్ని రోజులుగా వ్యాధికి గురైన ఈ కోళ్లకు చికిత్స అందించడం కోసం వారు హైదరాబాద్ నుంచి వైద్యులను పిలిపించి ప్రయత్నం చేసినప్పటికీ కోళ్లను మాత్రం కాపాడుకోలేకపోయారు. మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటిని కాపాడే ప్రయత్నం చేసిన సదరు పౌల్ట్రీ ఫారం యజమాని ఒక్కసారిగా ఏడు వేల కోళ్లు మృతి చెందడంతో లబోదిబోవ ుంటున్నాడ ు.జీవనోపాధి పోయిందని, ఆదుకోవాలని విజ్ఞప్తిఅయితే కోళ్లు ఎందుకు చనిపోయాయి అన్న విషయం వైద్యం అందించిన డాక్టర్లు కూడా తనకు చెప్పలేదని పౌల్ట్రీ నిర్వాహ



కుడు చెబుతున్నారు. ఎంతో కాలం కష్టపడి పెంచిన కోళ్లు చనిపోవడంతో ఒక తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం, ప్రీమియం సంస్థలు తమను కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కసారిగా పౌల్ట్రీ ఫారం లోని కోళ్ళన్నీ చనిపోవడంతో తమ జీవనోపాధి అస్తవ్యస్తం అయిందని ఆయన లబోదిబోమంటున్నారు.నల్గొండ జిల్లాలో 7000 కోళ్లు మృతి ఎఫెక్ట్.. జనాల్లో భయంఇక నల్గొండ జిల్లాలో ఒకసారిగా 7000 కోళ్లు మృతి చెందడంతో ప్రజలు చికెన్ షాపుల వంక చూడాలంటేనే భయపడుతున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టడానికి వెటర్నరీ వైద్యుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అప్రమత్తమై తెలంగాణ వ్యాప్తంగా 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసింది.ఏపీ కోళ్ళ వాహనాలు వెనక్కుమరోవైపు బర్డ్ ఫ్లూ కేసుల నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కోదాడ, వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద పశు వైద్య సిబ్బంది మరియు పోలీసు శాఖల ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లను ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వస్తున్న కోళ్ల వాహనాలను తిరిగి పంపిస్తున్నారు. ఇక మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య సిబ్బంది బృందాలుగా జిల్లాలలో బర్డ్ ఫ్లూ కంట్రోల్ పై దృష్టి పెట్టారు.

## కుప్పకూలిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం వాల్, సొరంగం పనులలో 50మంది కార్మికులు!

**శ్రీశైలం:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో ఈరోజు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి ఇటీవల కాలంలో పనులను ప్రారంభించిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో నేడు చోటు చేసుకున్న ప్రమాదంలో కార్మికులు సొరంగంలో చిక్కుకుపోయారు. సొరంగంలో పనిచేస్తున్న కార్మికుల మీద సొరంగం మార్గం వద్ద ఉన్న రిటైన్ వాల్ ఒక్కసారిగా కుప్పకూలడంతో కూలీలు టన్నెల్లో చిక్కుకుపోయారు.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో కుప్పకూలిన రిటైన్ వాల్ ఈ దుర్ఘటనలో పలువురు కూలీలకు గాయాలు కాగా మరి కొంత మంది సిబ్బంది సొరంగంలోనే ఇరుక్కుపోయారు.నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బి సి ఎడమ సొరంగం 14 వ కిలోమీటర్ల వద్ద ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది .రిటైన్ వాల్ కుప్పకూలడంతో సొరంగ మార్గం వద్ద సుమారు మూడు కిలోమీటర్ల మేర పైకప్పు కుంగింది. ప్రమాద సమయంలో సొరంగంలో 50 మంది కార్మికులుఈ ప్రమాదం జరిగిన సమయం 50 మంది కార్మికులు ఉన్నట్లుగా తెలు స్తుంది. ప్రస్తుతం అధికారులు అక్కడ సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నారు. నల్గొండ జిల్లాకు సాగునీటిని తాగు నీటిని అం దించడం కోసం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రాజెక్టును రూపొం దించారు. శ్రీశైలం జలాశయం నుండి నల్గొండ




జిల్లాకు 30 టీఎంసీల నీటిని తరలించాలి అన్నది ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం.గతంలో వైఎస్సార్ హయాంలో పరిపాలనా అనుమతులుగతంలో ఈ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం 2200 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులను ఇచ్చింది. 1925 కోట్ల రూపాయలతో దీనిని 60 నెలలలో పూర్తి చేయాలని ఓ నిర్మాణ సంస్థకు పనులకు కూడా ఒప్పుకుంది. అయితే గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్ తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు. వరద సమస్యలు వచ్చి పనులు ఆగుతూ వచ్చాయి.చాలా కాలం తర్వాత పనులు ప్రారంభం .. కానీ ప్రమాదంత తర్వాత నిధుల కేటాయింపు జరగకపోవడం, టన్నెల్ బోరింగ్ మిషన్ మరమ్మతులకు గురవడం వంటి కారణాలతో ప్రాజెక్టు పనులు మూలనపడ్డాయి. 2019 డిసెంబర్ నుంచి ఇంతకాలం వరకు ప్రాజెక్టు పనులు కొనసాగలేదు. అయితే ఇటీవల నల్గొండ మంత్రుల చొరవతో సొరంగం పనులు ఈ మధ్యనే మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇక ఈ సమయంలోనే మరొక ఘోర ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

# విరిగిన సీట్లో కూర్చోబెడుతారా? ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి ఆగ్రహం

**భోపాల్ :** నకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తాజాగా తనకు కలిగిన అసౌకర్యంపై నిలదీశారు. ఎయిర్ ఇండియా సేవలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భోపాల్ నుంచి ఢిల్లీకి విమానంలో ప్రయాణించే సమయంలో తనకు విరిగిపోయిన సీటును కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించకుండా, విరిగిన సీట్లు కేటాయించడం మోస మేనని విమర్శించారు.- విమాన ప్రయాణంలో అసౌకర్య ంకేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎయిర్ ఇండియా విమానంలో ఎక్కిన వెంటనే తాను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉందని గుర్తించారు. సిబ్బందిని ప్రశ్నించగా, యాజమాన్యం ఈ సీటును విక్రయించకూడదని ఆలస్యంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాకుండా విమానంలో మరికొన్ని సీట్ల పరిస్థితి కూడా ఇలాగే ఉందని సిబ్బంది వెల్లడించారు. అయితే, తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేసినా, వారికి అసౌకర్యం కలిగించకూడదనే ఉద్దేశంతో తాను విరిగిన సీటు లోనే గంటన్నర ప్రయాణించానని కేంద్రమంత్రి తెలిపారు.




- ఎయిర్ ఇండియాపై విమర్శలుప్రయాణికుల నుండి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం సరైన విధానం కాదని కేంద్రమంత్రి మండిపడ్డారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత సేవలు మెరుగుపడతాయని భావించినప్పటికీ, ఇది అపోహగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా ప్రయాణికుల కోసం తగిన చర్యలు తీసుకుంటుందా, లేక వ్యాపార లాభాల కోసమే పరిమితం అవుతుందా అని ప్రశ్నించారు.- ఎయిర్ ఇండియా స్పందనకేంద్రమంత్రికి కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని సంస్థ ప్రకటించింది.- ఎయిర్ ఇండియా చరిత్ర ఇదీ1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక 1953లో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయీకరించారు. 69 సంవత్సరాల పాటు ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగిన ఎయిర్ ఇండియా 2022లో మళ్లీ టాటా గ్రూప్‌కు అధికారికంగా అప్పగించబడింది. అయితే, ఈ సంస్థ ఆధునీకరణలో ఇంకా కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు తాజా సంఘటనలు సూచిస్తున్నాయి.ఒకే కేంద్రమంత్రి స్వయంగా విమానయాన సంస్థపై విమర్శలు చేయడం, ప్రజలకు అందే సేవల నాణ్యతపై ప్రధానమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఎయిర్ ఇండియా ఈ అంశాన్ని ఎంతవరకు చేసుకుంటుందో చూడాలి

# ఫాల్కన్ స్కాంలో 19మందిపై ఈడీ కేసులు.. సంచలన విషయాలు వెలుగులోకి




**హైదరాబాద్ :** దేశంలో మనీ మోసాలు ఎక్కువయ్యాయి. రోజుకు వందల్లో డబ్బుకు సంబంధించిన మోసాలు బయటకు వస్తున్నాయి. దేశంలో చాలా మంది ఈజీ మనీకి అలవాటు పడటం.. తొందరగా సంపన్నులం అయిపోవాలన్న అత్యాశతో మోసగాళ్ల చేతిలో పడి లక్షలు పోగొట్టుకుంటున్నారు. అమాయకుల అత్యాశను సొమ్ము చేసుకోవడానికి దొంగ సంస్థలు వెలుస్తున్నాయి. జనాల నుంచి కోట్లకు కోట్లు దండుకుని బోర్డు తిప్పేస్తున్నాయి. అలాంటిదే ఫాల్కన్ స్కాం. ఈ స్కాం నిందితులపై తాజాగా ఈడీ కేసులు నమోదు చేసింది.ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేలమందిని మోసం చేసిన కేసులు ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్ ఫోర్స్ మెంట్ కేసు ఇన్ ఫార్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. హైదరాబాద్ మహా నగరంలోని హైటెక్ సిటీ హుడా ఎన్ క్లేవ్ కేంద్రంగా ఫాల్కన్ సంస్థ ఇన్వాయిస్ డిస్కౌంట్ల పేరుతో భారీగా లాభాలు వస్తాయని చెప్పి దాదాపు రూ.1,700 కోట్ల మేర వసూలు చేసినట్టు తేలింది. ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా మొత్తం 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లు మళ్లించినట్టు సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సివ్ వింగ్ నిర్ధారించింది.ఈ కేసులో మొత్తం 19 మందిపై ఈడీ కేసులు నమోదు చేశారు. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ వైస్ చైర్మన్ పవన్ కుమార్, డైరెక్టర్ కావ్య, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ అనంతను అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితులైన ఫాల్కన్ డైరెక్టర్ అమర్ దీప్ కుమార్, సీఏవో ఆర్యన్ సింగ్, సీఈవో యోగేంద్ర సింగ్ దుబాయ్ కి పరారైనట్టు తెలుస్తోంది. విచారణలో భాగంగానే విదేశాల్లో ఉన్న ఫాల్కన్ షెల్ కంపెనీలకు క్రిప్టో కరెన్సీ హవాలా రూపంలో మళ్లించిన నిధుల వివరాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు.ఇన్వాయిస్ డిస్కౌంట్స్ ఆఫర్ పేరుతో నాలుగేళ్లుగా ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 6,979 మంది డిపాజిటర్ల నుంచి 1700 కోట్లు వసూలు చేసినట్టుగా ఇప్పటికే తేలింది. అయితే తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే..ఏడాదికి 11 నుంచి 22 శాతం రిటర్న్ ఇస్తామని అందరికీ మాయమాటలు చెప్పి.. నమ్మించి నట్టేట ముంచేశారు. దర్యాప్తులో భాగంగా కేసుకు సంబంధం ఉన్న వ్యక్తుల ఇళ్లలో రెండు లేదా మూడు రోజుల్లో ఈడీ సోదాలు చేపట్టనున్నట్టుగా తెలుస్తోంది. ఈ స్కాంలో ప్రధాన సూత్రధారులు అమన్ దీప్ కుమార్(ఎండీ), ఆర్యన్ సింగ్(స ీ వోవో), యోగేంద్ర సింగ్(సీఈవో) విదేశాల్లో జల్సాలకు, విలాసవ ంతమైన జీవితం కోసం ఏకంగా ఓ చార్టెడ్ విమానాన్ని కొను గోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. అమాయకుల నుంచి కొల్లగొట్టిన డబ్బు నుంచే కోట్లు పెట్టి విమానాన్ని కొన్నట్లు అధికారులు చెప్పారు. వీరిపై లుకౌట్ కేసులు నమోదు చేసినట్టు చెపారు.

# తిరుపతి ఎంపీపై దాడి మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం

**తిరుపతి :** తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మేయర్ డాక్టర్ శిరీషపై జరిగిన దాడి విషయంలో తిరుపతి పోలీసులు అనుసరించిన విధానంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా రౌడీ మూకలు తమపై దాడి చేశాయని, నిందితుల పేర్లతో సహా తాము ఫిర్యాదు చేస్తే గుర్తు తెలియని వ్యక్తులు అంటూ పోలీసులు కేసు నమోదు చేయడంపై ఎంపీ గురుమూర్తి ఎన్ హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేశారు. దాడి ఘటనపై వీడియో సాక్ష్యాధారాలు ఉన్నాయని, అయినప్పటికీ పోలీసులు నిందితులను రక్షించేలా వ్యవహరిస్తున్నారని ఎంపీ ఫిర్యాదుతో కమిషన్ సీరియస్ అయింది. ఈ సంఘటనపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు డీజీపీని ఆదేశించింది.

అత్యున్నత చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న తనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు ఓటింగుకు వెళుతుండగా, అధికార పార్టీకి చెందిన కొందరు దాడి చేశారని, తమను గాయపరిచారని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు. తమ హక్కులకు భంగం కలిగించారంటూ హక్కుల కమిషన్ ను ఆయన సంప్రదించారు.




దాడి సమయంలో టీవీ చానళ్లలో ప్రసారమైన వీడియోలను సమర్పించారు. అంతేకాకుండా ఈ దాడికి తిరుపతి పోలీసు కమిషనర్, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.కొద్దిరోజుల క్రితం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవికి ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. వైసీపీ నేత భూమన అభియన్ రెడ్డి రాజీనామాతో ఈ పోస్టు ఖాళీ అయింది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేషనులో మెజార్టీ కార్పొరేటర్లను గెలుచుకున్న వైసీపీ.. మేయర్ తోపాటు రెండు డిప్యూటీ మేయర్ పదవులను గెలుచుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత వైసీపీ కార్పొరేటర్లు జంపింగులతో బలాబలాల్లో మార్పు వచ్చింది. అయితే తమ పార్టీ నుంచి గెలిచి టీడీపీకి మద్దతు చెప్పడంపై వైసీపీ నేతలు కొందరు కార్పొరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీకి బలం లేకపోయినా తమ కార్పొరేటర్లను సభకు హాజరుకాకుండా చేసి డిప్యూటీ మేయర్ పదవిని గెలుచుకోవాలని చూస్తోందని అప్పట్లో ఆరోపించారు. ఇక అధికార పక్షం కూడా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

రెండు పార్టీలు తగ్గేదేలే అన్నట్లు దూకుడు చూపడం వివాదానికి దారితీసింది. అయితే అధికార పార్టీ నేతలు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని పోలీసులకు ఫిర్యాదు

చేయడంతోపాటు మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించడం చర్చనీయాంశమవుతోంది. ఈ విషయంలో ఎన్ హెచ్ఆర్సీ జోక్యం చేసుకోవడంతో పోలీసులు ఇప్పుడెలా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది.

## చీల్చేశా..నన్ను తేలిగ్గా తీస్కోవద్దు..ఫడణవీస్ గడ్డపై తొడగొట్టిన శిందే!



**మహారాష్ట్ర :** ఎంతో క్లిష్ట పరిస్థితుల మధ్య కొలువుదీరిన మహారాష్ట్ర ప్రభుత్వంలో అంతా సవ్యంగా ఏమీ లేదా..? సీఎం పదవి దక్కనందుకు ఏక్ నాథ్ శిందే చిందులు తొక్కుతున్నారా..? శివసేనను చీల్చి తానేం చేశానో చెబుతూ హెచ్చరికలు పంపుతున్నారా? వీటన్నిటికీ ఔననే సమాధానమే వస్తోంది.మహారాష్ట్ర స్థానిక ఎన్నికల ముంగిట మహాయుతి కూటమిలో విభేదాలు ఉన్నట్లుగా జరుగుతున్న సమయంలో శివసేన అధ్యక్షుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే 'నన్ను తేలికగా తీసుకోకండి' అంటూ హెచ్చరికలతో కూడిన సూచనలు చేయడం కలకలం రేపుతోంది.శుక్రవారం నాగపూర్ లో శిందే విలేకరులతో మాట్లాడారు. 'నేను ఓ సాధారణ కార్యకర్తను. బాబాసాహెబ్ (బాల్ థాక్రే) అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో నన్ను తేలిగ్గా తీసుకున్నారు. కానీ, అప్పటి ప్రభుత్వాన్ని పడగొట్టా' అంటూ శిందే వ్యాఖ్యానించారు. కాగా, నాగపూర్ ప్రాంతం మహారాష్ట్ర సీఎం సొంత దేవేంద్ర ఫడణవీస్ సొంత ప్రాంతం. అక్కడే శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.అనంతరం శిందే తన వ్యాఖ్యలు కొనసాగిస్తూ.. డబుల్ ఇంజిన్ సర్కారు (తన ప్రభుత్వం) పూర్తివేగంతో పనిచేస్తోందని చెబుతూ.. ఎన్నికల్లో 200 పైగా స్థానాల్లో గెలుస్తామని తాను, ఫడణవీస్ చెప్పామన్నారు. అందుకుతగ్గట్లే 232 సీట్లలో గెలిచామని పేర్కొన్నారు. దీన్ని ఉదాహరిస్తూ 'నన్ను తేలికగా తీసుకోవద్దు. అర్థం చేసుకునే వారికి ఈ సూచన సరిపోతుంది' అని వ్యాఖ్యానించారు.బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (శిందే)లతో కూడిన మహాయుతి ప్రభుత్వంలో కొంతకాలంగా విభేదాలు ముదిరినట్లు కథనాలు వస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్దుబాటు గురించి కూడా కుమ్ములాటలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శిందేకు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తో విభేదాలు తలెత్తాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకనే శిందే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.శిందే మాటలను బట్టి చూస్తే అవసరమైతే తాను ఎంతకైనా తెగిస్తాననే సంకేతం ఇచ్చినట్లుంది. అయితే, మహారాష్ట్రలో బీజేపీకి సాధారణ మెజారిటీకి కాస్త తక్కువగా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎలాగూ ఎన్సీపీ (అజిత్ పవార్) మద్దతు ఉంది. కాబట్టి శిందే ఏమీ చేయలేకపోవచ్చు. అవసరమైతే శిందే పార్టీనే బీజేపీ చీల్చే చాన్సుంది.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కంకల్ శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు





**పూడూరు మండల్ ఫిబ్రవరి 22 :** వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని కంకల్ గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలు 23/02/2025 వ తేది నుండి మార్చి 01/03/2025 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయక మిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 23/02/2025 వతేది ఆదివారం ధ్వజారోహణం, 24/02/2025 వ తేది సోమవారం గీతాయజ్ఞము, పారాయణము, 25/02/2025 వ తేదీ మంగళవారం మృత్యుంజయహోమం, రుద్రహోమం 26/02/2025 వ తేదీ బుధవారం మహాశివరాత్రి, రుద్రాభిషేకం, 27/02/2025 వతేది గురువారం తెల్లవారుజామున అగ్నిగుండము, 28/02/2025వ తేది శుక్రవారం శ్రీస్వామివారి రథోత్సవము, రాత్రికి వీరభద్ర విజయం (ఆటా) ఉంటుందన్నారు. మార్చి 01/03/2025వ తేదీ శనివారం పార్వతీ పరమేశ్వరు ల కళ్యాణం, రాత్రికిసేవ, మానసపూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలు శ్రీ వెంకటదాసుల వారి ఆధ్వర్యంలో జరుగును. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం జరుగును. ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల్లోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# అనాధ వృద్ధాశ్రమములో ఘనంగా చిన్నారుల జన్మదిన వేడుకలు

**వృద్ధులకు25 కిలోల బియ్యం జాకెట్లు,టవళ్లు పండ్లు బెడ్లు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ**




**కొల్లాపూర్ ఫిబ్రవరి 22:** కొల్లాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బౌరు విజయలక్ష్మి,బౌరు సురేందర్ సింగ్ ల మనవళ్లు బౌరు శౌర్య వీర్ సింగ్ రెండవ జన్మదినం,రిషి రాజ్ సింగ్ జన్మదినం సందర్భంగా శని వారం కొల్లాపూర్ పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ అనాధ వృద్ధాశ్రమములో వృద్ధుల మధ్య కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వృద్ధులకు తమ వంతుగా 25 కిలోల బియ్యం, జాకెట్లు,టవళ్లు వస్త్ర దానం చేసి పండ్లు, బెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వృద్ధుల ఆశీర్వాదం అందుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు కోశాధికారి చిట్టిబాబు, ఆశ్రమ సూపర్ డెంట్ శివ శంకర్ లను శాలువా లు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బౌరు విజయలక్ష్మి,బౌరు సురేందర్ సింగ్,బౌరు రాహుల్ సింగ్,సునీల్ సింగ్ ల కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమము సిబ్బంది వెంకటేశ్వరమ్మ, విష్ణు, జ్యోతి, చిన్నమ్మ, బాలీశ్వరమ్మ, వృద్ధులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత మాజీ ఎంపీ బీబీ పాటిల్



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 22 :**ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని జైరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్. అన్నారు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. శనివారం ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు.. మూల మంత్ర హవనం.. రుద్ర హోమం.. ధాన్య అభిషేకం.. పుష్పాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల లో పాల్గొంటున్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు సూర్యప్రకాష్ హనుమంతు సంగయ్య కిషన్ గంగారాం . కృష్ణమూర్తి.. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ శ్రావణ్ కుమార్ బొగుడాల కృష్ణ అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

## - కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస రావు ఐపీఎస్

**అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ పశువుల రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్టమైన చర్యలు**
**ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి**
**ఈ నెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలి**
**నెలవారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి శ్రీనివాసరావు ఐపిఎస్**




**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తేదీ: 22/02/2025 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు ఈ రోజు పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్య వేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియో గంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవా లని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలి కలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ బియ్యం రవాణా, అక్రమ పశువుల రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈనెల 27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఆర్.ప్రభాకర రావు, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి చిత్తరంజన్, డీఎస్పీ లు కరుణాకర్, రామానుజం, జిల్లాలోని సీఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## జహీరాబాద్ మాజీ ఎంపీ బీవీ పాటిల్




**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట్ :**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట లోని భా౦ʼతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అనం తరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంద న్నారు. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపుచూస్తుందని ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజా ర్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ మాజీ సర్పంచ్ సుధాకర్ మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ బొగుడాల కృష్ణ.రాజమళ్ళ సాయిలు.ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి


## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నారాయణఖేడ్ డిజైన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 22 :**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం,జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి,ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని,పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**విద్యుత్ ఏఈ యాసీన్**



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 22 :** పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని 33/11 కేవీ రామోజీ పల్లి, 33/11కేవీ బూరుగుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో 10:00 నుండి 2:00 వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్, ముందస్తు విద్యుత్ సరఫరాలో అంతరాయం కాకుండా , పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ యాసిన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రెవెంగో ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభించిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

**బెజ్జూర్ :** మండల కేంద్రంలో రెవెంగో ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభించిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు, అనంతరం ఫౌండర్ చైర్మన్ కుమ్మరి రజినీకాంత్ స్వేరో అండ్ టీం తో మాట్లాడి బిజినెస్ మోడల్ గురించి చర్చించడం జరిగింది.

## కాగజ్‌నగర్ హోటళ్ళపై ఫుడ్ సేఫ్టీ

# అధికారుల దాడులు

**కుళ్ళిన మాంసం, చికెన్ , తినుబండారాలు లభ్యం**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :** కలెక్టర్ వేంకటేశ్ దోత్రె ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని పలు హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. స్థానిక కాకతీయ, శ్రీసాయి హోటల్, మైఫిల్ హోటల్లో తణిఖీలు చేపట్టడం జరిగింది. మైఫిల్ హోటళ్ళో నిలువ ఉంచిన మాంసం, చికెన్, పలు తిను బండారాలు బయట పడటంతో హోటల్ యజమానికి అధికారులయ నోటీసులు జారీ చేశారు.

# గంజాయి ముఠా అరెస్ట్ - రెండున్నర లక్షల గంజాయి పట్టివేత

**మదనపల్లె,ఫిబ్రవరి22:** గంజాయి ముఠాను శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ. 2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ట స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు వచ్చిన పక్కా సమాచారం మేరకు క్రైమ్ సీఐ చంద్రశేఖర్, రెండో పట్టణ సీఐ రామచంద్ర, రూరల్ సిఐ సత్యనారాయణ, క్రైమ్ సిబ్బంది తదితరులు గంజాయి సరఫరా రధారులపై డేగ కన్ను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణం చంద్రా కాలనీకి చెందిన భాగ్యమ్మ (31), ఆవుల శివమ్మ (24), ఆవుల అనిల్ (27)లు గంజాయి విక్రయిస్తూ పట్టుపడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ. 2.5 లక్షలు విలువ గల 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పలమనేరు, పుంగనూరు, పిటిఎం పోలీస్ స్టేషన్లో భాగ్యమ్మ పై గతంలో మూడు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు. వైజాగ్ నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు నిందితులు తెలిపారన్నారు వీరిపై పీడీ యాక్టు నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చెరస్తామని తెలిపారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీఓ






**ఆందోల్:**మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఉన్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను, అల్లాదుర్గంలోని ప్రభుత్వ పాఠశాలను శనివారం నాడు మెదక్ ఆర్ డి ఓ. రమాదేవి తనిఖీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా చేస్తున్నారని ఆర్డీవో ఆరా తీశారు. అలాగే తాసిల్దార్ కార్యాల యంలో ధరణి పెండింగ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖా స్తులు, చెక్కుల గురించి తెలుసుకున్నారు.మీసేవ డాష్ బోర్డు, నిర్ణీత సమయంలో దరఖాస్తులను త్వరి తగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జరగబోనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతి, కాఫీలు అందినట్లు తెలుసుకున్నారు. పిటిషన్లు, దాని పరిష్కారం పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగం కానీ భూముల సమాచారం, పాక్షిక వ్యవసా య యోగ్యం కానీ భూములు ఆన్లైన్లో పురోగతిని సూచిస్తాయి అన్నారు. ప్రజావాణి పెండింగ్, ఇతర సాధారణ ఫిర్యాదులు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఆర్.బి రేషన్ కేసుల సమాచారం, ఈ కార్యాలయంలో స్వీకరించిన అన్ని రకాల ఫిర్యాదులు, క్లెయిమ్ లు, అభ్యంతరాల పరిష్కారం చూడాలన్నారు . కార్యాలయ నిర్వహించడంతోపాటు అధికారిక పనులను సజావుగా నిర్వహించాలని ఆర్డీవో ఆదేశిం చారు. రెవెన్యూ కార్యాలయంలో కొత్తగా చేరిన జూనియర్ అసిస్టెంట్లు కార్యాలయ విధానము, రెవెన్యూ శాఖకు సంబంధిం చిన విషయాలను నేర్చుకోవాలని ఆర్డిఓ రమాదేవి ఆదేశించారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలి కేంద్రాన్ని ఓపెన్ చేయడం జరిగింది .ఆర్డిఓ వెంట తాసిల్దార్ మల్లయ్య, ఆర్ ఐ సందీప్, శరణప్ప, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ లింగమణి, రెవెన్యూ సిబ్బంది సాయిలు ,కృష్ణ, స్వాతి ,రాధాకృష్ణ, సర్వేర్ రాజు నాయక్ ,ఆపరేటర్ రాజు ,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**
**గ్రంథాలయ సంస్థ కార్యకలాపాలపై**
**సమీక్ష చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం జిల్లా :**ఖమ్మం ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి, రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు.గ్రంథాలయాల మరమ్మత్తులు, అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాల న్నారు. గ్రంథాలయం ద్వారా గత సంవత్సర నిధుల కేటాయిం పు, ఖర్చు, రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రం గా అన్ని వివరాలతో రూపొందించి, సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటుచేసి, సభ్యుల తీర్మానం పిదప ఆమోదా నికి పంపాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమ శేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంధా లయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్,అధికారులు,పాల్గొన్నారు.

## ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం**
**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్తగూడెం జిల్లా :**శనివారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచిం చారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపు తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణ మయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు

## బాల్యవివాహాలపై అవగాహన



**ఏర్పేడు మండలం :**శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవ త్సరం శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి ఈ యొక్క మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అనేకమంది పేద బడుగు బలహీన వర్గాలు ఈ సందర్భంగా వివా హాలు చేసుకోవడం ఈ యొక్క సన్నిధిలో చేసుకుంటే పుణ్యమని భావించి మంది వివాహాలు చేసు కోవడం జరుగుతుంది ఈ యొక్క ఆచారం తరతరాలుగా వస్తున్న ఆచారం కాబట్టి ఈ సన్నిధి లో వివాహాలు చేసుకోవడం జరుగుతుంది. ఇదే అదునుగా భావించి కొంతమంది తల్లిదండ్రులు అవగాహన లేకపోవడంతో బాల్యవివాహాలు కూడా జరిపిస్తూ ఉంటారు అలాంటి బాల్యవివాహాలు జరిపించకూడదని అలా జరిపించిన యెడల వచ్చే అనర్థాలు గురించి కష్టాల గురించి ఆ యొక్క బాలిక జీవితంలో బాధల గురించి మండల కోఆర్డినేటర్ సుభాష్ పాపా నాయుడు పేట బాలికల హైస్కూల్ నందు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ యొక్క సదస్సులో సుభాష్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి కూడా బాల్య వివాహాలను అరికట్టాలని బాల్య వివాహాలు చేయకూడదని అలా చేస్తే నేరమని మండల కోఆర్డినేటర్ సుభాష్ వివరించారు.మహాశివరాత్రి సం దర్భంగా బాల్యవివాహాలపై గురించి అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండలకోఆర్డినేటర్ సుభాష్ బాల్య వివాహాల గురించి జరిగే నష్టాల గురించి తెలియజేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సుభాష్.చంద్రయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం**
**రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ**
**లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్**




**ఖమ్మం జిల్లా :** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు.
నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరి వాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**మేడ్చల్ ఉప్పల్ :** జలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కారించవలసిన డ్రైనేజీ వ్యవస్థ మరియు వాటర్ వర్క్ పలు సమస్యలపై మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరి గూర్చి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము





**రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి......**

**/ఏర్పేడు మండలం:** 22-2-2025. శనివారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలని ప్రతిష్టాత్మంగా తీసుకొని ప్రతి చివరి శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం లో భాగంగా తడి చెత్త పొడి చెత్త సేకరణలో భాగంగా డస్ట్ బిన్ ల కార్యక్రమాన్ని పంచాయతీ స్థాయి అధికారులతో కలిసి ప్రారంభించి ఇంటింటికి అందజేసిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి పార్టీ నాయకులు నాదముని శెట్టి రవిచంద్ర శివ సుబ్బయ్య బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి కిరణ్ సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## బీసీ రీ సర్వే అవగాహన సదస్సు

**మేడ్చల్ కీసర :**మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ చంద్రశేఖర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిసి రీ సర్వే అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ కమిషన్ మేంబెర్ బాల లక్ష్మి మరియు జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ అన్నం రాజ్ సురేష్ , నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సూరి సప్న గౌడ్, పొట్ట శ్రీశైలం, పొట్ట విగ్నేష్, మామిళ్ల శేఖర్ యాదవ్ , మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టపగలే నడిరోడ్డుపై తండ్రిని చంపిన కసాయి కొడుకు

**/కుషాయిగూడ పిఎస్ :**మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది నాడు 22.2.2025 మధ్యాహ్నము అందాజ 14:10 గం లకు నేరస్థుడు అయిన ఆరెల్లి సాయి కుమార్ మొగిలి, వయస్సు,: 25 సం'రాలు, కులం: గౌడ్, నివాసము, 12-1-508/92/1, ఇందిరా నగర్, లాలాపేట్, హైదరాబాద్ ఆ వ్యక్తి తన తండ్రి అయిన, ఆరెల్లి మొగిలి ఐలయ్యా , వయసు 45 సం'రాలు ను తన తండ్రి ఇంటిలో తనను మరియు తన కుటుంబ సబ్యులని రోజు తాగి వచ్చి మానసికంగా వేదిస్తునాడు అని కోపం తో ఈరోజు తన తండ్రి ఈసీఐఎల్ బస్ స్టాప్ రాగా అతన్ని వెంబడించి ఈసీఐఎల్ బస్ స్టాప్ ముందాల ఉన్న మెడ్ ప్లస్ వద్దకు రాగానే నేరస్థుడు తనతో తెచ్చుకున్న కత్తితో తన తండ్రిని విచక్షణారహితంగా పలు మార్లు కడుపులో, శరీరం లోని ఇతర బాగంలో పొడిచినాడు. వెంటనే అతన్ని ఈసీఐఎల్ లోని శ్రీకర హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు.

## మారని ఎయిర్ ఇండియా తీరు

**విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా - కేంద్రమంత్రి చౌహాన్ అసహనం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్పై ఎయిర్లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

న్యూస్ 9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీసీల పక్షపాతి రేవంత్ సర్కారు

**టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**





**మేడ్చల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పక్షపాతిగా ఉందని బీసీలకు కావాల్సిన సంక్షేమ పథకాల కొసం మాత్రమే కాకుండా భవిష్యత్తులో బీసీల కు రాజకీయంగా ఏలాంటి నష్టం రాకుండా బీసీ కుల గణన చేయడంతో పాటు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన సంగతి మరవకూడదని అన్నారు. ఈ మేరకు బీసీ సంఘాల నేతలతో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాభవన్ లో నిర్వహించిన సదస్సులో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 22 :**కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ,గ్రాడ్యుయేట్ సమావేశానికి చేగుంట మండలం నుంచి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణు లు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు పట్టభద్రులు, టీచర్లు ప్రచారానికి గ్రామాలకు వెళ్ళినప్పుడు స్వచ్ఛందంగా అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు వారి సమస్యలకు ఇదివరకే ప్రభుత్వం పెద్ద ఎత్తున పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని అలాగే మండలంలోని ఉన్న అన్ని గ్రామాల్లోని టీచర్లు పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే సమస్యలపై పోరాడుతారని నమ్మకం ప్రజల్లో ఉందని అలాగే ఈ విజయంతో వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లు భారీ ఎత్తున ఎంపిటిసిలు, సర్పంచులు,జడ్పిటిసిలు, గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మహేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ వెంగల్ రావు మాజీ సర్పంచ్ భాస్కర్, అయిత పరంజ్యోతి, రాజగౌడ్, నాగేష్ గుప్తా, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, అంజగౌడ్, భాగ్యరాజు, బాలిరెడ్డి, బాస రాజు,మహిళా జనరల్ సెక్రటరీ కుర్మ లక్ష్మి, రాంపూర్ శ్రీనివాస్, పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే వేడుకలు...



**సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఘనంగా, అంగరంగ వైభవంగా, ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే వేడుకలు అంగన్వాడి టీచర్లు గర్నెపల్లి ఉపేంద్ర, కత్తుల అండాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో శనివారం సందర్భంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులకు సుజనాత్మకత పై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల బొమ్మలను తయారు చేసే విధానం నేర్పించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బొమ్మలు ఎలా తయారు చేయాలో వారిలో ఉన్న సుజనాత్మకతను వెలికి తీసేందుకు వివిధ రకాల ఆకులను, వివిధ రకాల పువ్వులను, పెన్సిల్ పొల్లు, వివిధ రకాల స్కెచ్ లను, మట్టితో వివిధ రకాల బొమ్మలను తయారుచేసి విద్యార్థుల ముందు ప్రదర్శించారు. ఇవి ఎంతో నైపుణ్యంతో సృజనాత్మకతతో చేయడం వల్ల పిల్లలను ఎంతో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**శివాయిపల్లి:**శివాయిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయంచేసిన మాజీ ఎంపీటీసీ బెండ రమేష్ అన్నగారుకాంగ్రెస్ సీనియర్ నేత కాసా వెంకటి, రెడ్డిపల్లి శ్రీశైలం, ఉస్కే, సంతోష్ కుమర్, కొత్తపల్లి మధు, మగ సుధాకర్ గౌడ్, కుర్తివడ జగన్, ఆకుల మైపాల్, సారా శ్రీనివాస్, కొత్తపల్లి మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై సిద్దిపేట టాస్కోర్స్ పోలీసుల కొరడా

## అక్రమంగా డంపు చేసిన 20 టన్నుల ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూర్ పోలీసులు

**మద్దూర్:**మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాలపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో తుపాకుల శ్రీనివాస్, పోతన యాదగిరి,జాలపల్లి, గ్రామం వీరు అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూర్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను స్వాధీన పరుచు కున్నారు.మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమా చారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712 667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెం బర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిం చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్...**

**సత్తుపల్లి 22:**స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసు కున్నారు.వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబా లు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్స రాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.



సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించక పోవడం వల్ల సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేశారు.పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని , ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమా న్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని,వాకింగ్ ట్రాక్,కాలనీ కార్మిక వాడలలో లైటింగ్,కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్,కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని,కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చెన్నకేశవరావు (జి.ఎం చర్చల ప్రతినిధి )గౌస్ (బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ),తీగల క్రాంతి కుమార్(బ్రాంచ్ సెక్రటరీ ) , సీతారామరాజు (బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ( ఫిట్ సెక్రెటరీ,జె.వి.ఆర్ ఓసి), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ),నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ ,జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,ఐ వి రెడ్డి,చాంద్,రఫీ,రామచందర్,యాకూబ్,మోహన్,మురళి, నాగేందర్, శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ పనులలో రక్షణ పరికరాలు లేవా?


**అసలు సేఫ్టీ అధికారులు ఉన్నారా?**
**మొన్న చౌడవరం వద్ద మరణించిన వలస కార్మికుడు! నేడు సదాశివునిపాలెం వద్ద వలస కార్మికునికి మరో ప్రమాదం**
**బీర్జాలు,పిత్తాశయం సమస్య తలెత్తుతుందా ?**

**సత్తుపల్లి,,ఫిబ్రవరి 22** :- ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామ శివారులో నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ పనులవద్ద ప్యానెల్ ఎరక్షన్ చేస్తుంటే శుక్రవారం సాయంత్రం ప్యానెల్ అదుపుతప్పి ప్రమాదం సంభవించింది.వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అజయ్ గా గ్రీన్ ఫీల్డ్ ఇంజినీర్ లు మీడియాకు తెలిపారు.అజయ్ పొట్టలో బలంగా ప్యానల్ ఢీకొనగా హుటాహుటిన సిబ్బంది సత్తుపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు బీర్జాలు,పిత్తాశయం సమస్యలు తలెత్తుతాఏమోయని సందేహంతో పట్టణంలోని ఓ ల్యాబ్ లో స్కానింగ్ లకు సిఫార్సు చేశారు.యూరిన్ బ్లాడర్ క్రమేపి బ్లాక్ అయితే ప్రాణానికే ప్రమాదమని వైద్యశాస్త్రం తెలుప ుతుంది.మరి గ్రీన్ ఫీల్డ్ పనుల వద్ద రక్షణ పరికరాలు లేవా ఉంటే మరి కార్మికులు ప్రమాదానికి ఎలా గురవుతున్నారని అసలు సేఫ్టీ అధికారులు ఉన్నారా లేరా ఉంటే మరి కార్మికుల సేఫ్టీ పై బాధ్యత లేదా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .ఇటీవల వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ పనులవద్ద ఓ వలస కార్మికుడు ప్రమాదానికి గురై మరణించిన రక్తపు మరకలు ఆరక మునుపే సదాశివుని పాలెం వద్ద వలస కార్మికునికి మరో ప్రమాదం జరగడం బాధా కరమని కార్మిక సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఓ సారి మెరుపు పర్యటన చేసి పనులు జరుగుతున్న తీరును,కార్మికులకు అందిస్తున్న సేఫ్టీ రూల్స్,రక్షణ పరికరాలు పై దృష్టి పెట్టాలని,జాతీయ మానవ హక్కుల కమిషన్ పర్యటన చేయాలని,కార్మిక శాఖాధికారులు పర్యటించాలని పనుల వద్ద కార్మికుల స్థితి గతులను పరిశీలించా లని కార్మికసంఘాలు కోరుతున్నాయి.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బాలికలపై టీచర్ వేధింపులు

**అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మమతకు ఫిర్యాదు**
**ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**
**ఉపాధ్యాయుని పై కేసు నమోదు**







**కొండపాక మండల్:**ఖమ్మం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయ పనిచేస్తున్న దేవయ్య అనే ఉపాధ్యాయుడు విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తించినందుకు ఉపాధ్యాయునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. పాఠశాలలోని తొమ్మిదో తరగతికి చెందిన విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థినిలను శారీరకంగా వేధించ సాగాడు. కొద్దిరోజుల క్రితం ఓ విద్యార్థినిని సైన్స్ ల్యాబ్ లో పిలిపించుకొని అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం బయట చెబితే నిన్ను పరీక్షల్లో ఫెయిల్ చేస్తాను అంటూ బెదిరిస్తూ వారిపై పలుమార్లు ఇలా అగైత్యానికి పాల్పడ్డాడు. ఉపాధ్యాయిని వేధింపులు భరించలేక విద్యార్థినిలు ప్రధాన ఉపాధ్యాయుడికి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మమతకు ఫిర్యాదు చేయగా వెంటనే ప్రధానోపాధ్యాయుడు జరిగిన విషయాన్ని డీఈఓ కు తెలుపుతూ సదరు ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేశారు. కాగా విషయం బయటకు రావడంతో విద్యార్థినిలు తల్లిదండ్రులు యువకులు శనివారం పెద్ద సంఖ్యలో పాఠశాలకు వచ్చి విద్యార్థునిలను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు పాలు చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ షీ టీం తో కలిసి వచ్చి పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయుడు దేవయ్య విద్యార్థులతో ప్రవర్తించిన తీరుపై విచారణ జరిపారు. బాధిత విద్యార్థినిలు అందరూ జరిగిన విషయాన్ని పోలీసులకు తెలపడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయు డు దేవయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కాగా మైనర్ బాలికలను వేధిస్తూ అసభ్య ప్రవర్తన తో వారిని భయభ్రాంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడు దేవయ్య పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు నమోదు చేశారు.

# తాడూరు గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ నిరేష్

**చేర్యాల:**చేర్యాల మండల కేంద్రంలోని తాడూరు గ్రామం లో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలం దరూ కలిసిమెలిసి ఉండాలని ఎస్సై నిరేష్ అన్నారు ఎన్నిక లు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహ కరించాలని సూచించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతి రేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపిం చిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

# దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయండి ఎంపీడీఓ,తహశీల్దార్

**సత్తుపల్లి,వేంసూరు,ఫిబ్రవరి22,** – వేసవి కాలంలో బాటసారుల,ప్రజల, మూగ జీవాల,ప్రయాణికుల దాహార్తిని తీర్చేందు కు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజారాం,తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ లు గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీ లలో ప్రధాన కూడళ్లు వద్ద చలివేంద్రా లు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. మండల కేంద్రంలోని మండల కార్యాల యాల సముదాయాల వద్ద శనివారం వేంసూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఇరువురు అధికారులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంట్ కల్పన, సీనియర్ సహాయకులు శాస్త్రి,జూనియర్ సహాయకులు శ్రీనివాస్,ఐకేపీ సీసీ షేక్ షబ్బీర్ ఖాన్,వి.ఓ.ఏ. లు కంచర్ల లక్ష్మీనారాయణ,కాటూరి మణి,జయకుమారి,వహీదా, పూరేటి సీత,ఐకేపీ అకౌంటెంట్ పర్సా అరుణ,మండల పరిషత్ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్లు చెన్నారావు, నరసింహారావు

# ఉనికిలో లేని శాఖకు మంత్రి 20 నెలల తరవాత గుర్తించిన ఆప్ ప్రభుత్వం

**చండీఘడ్,ఫిబ్రవరి22:** ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న ఆప్‌ను ఇరుకున పెట్టేలా ఉంది. . ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది.

# పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల

**లాహోర్,ఫిబ్రవరి22:** పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది.

# నాడు పంతం నెగ్గించుకుంది.. నేడు పాక్‌పై భారత్ ఏం చేయబోతుంది



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైంది.. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఐదో మ్యాచ్ ఫిబ్రవరి 23 ఆదివారం దుబాయి వేదికగా జరగబోతుంది. ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌లు ఒక ఎత్తైతే ఆదివారం జరగబోయే మ్యాచ్ మరో ఎత్తు. ఈ మ్యాచ్ కోసం క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటేనే ఓ భీకర పోరు. మ్యాచ్ జరుగుతున్నంతసేపు యుద్ధ వాతావరణమే. పక్క దేశంతో మన దేశం యుద్ధం చేస్తోంది.. విజయం ఎవరిదో అంటూ రెండు దేశాల ప్రజలు ఎదురుచూసే అసలు సిసలైన మ్యాచ్. ఈ మ్యాచ్ కోసం భారత్, పాకిస్తాన్ క్రికెట్ అభిమానులే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను ఎంతో ఇంట్రెస్టింగ్‌గా చూస్తారు. పాకిస్తాన్ గడ్డపై మ్యాచ్‌లు ఆడేది లేదని, తటస్థ వేదికలపై ఆడేందుకు సిద్ధమని ప్రకటించి.. తన పంతాన్ని నెగ్గించుకున్న భారత్.. ఆదివారం నాటి మ్యాచ్‌లో పాక్‌ను చిత్తు చేయబోతుందా.. లేదంటే పాక్ భారత్‌పై పైచేయి సాధించబోతుందా అనే ఆసక్తి నెలకొంది.సాధారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్ అంటే ఫేవరెట్ భారత్ మాత్రమే. ఇటీవల కాలంలో భారత్ సాధిస్తున్న విజయాలు, ఆటగాళ్ల ఫామ్‌ను దృష్టిలో పెట్టుకుంటే భారత్ గెలుస్తుందనే నమ్మకం భారత క్రికెట్ అభిమానుల్లో ఉండొచ్చు. కానీ పాకిస్తాన్‌ను తీసిపారేయలేం. క్రికెట్ అంటే ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేం. మొదటి పది ఓవర్లలో ఓవర్‌కు పది పరుగులు చొప్పున వంద పరుగులు చేసినంత మాత్రన.. ఆ జట్టు 50 ఓవర్ల మ్యాచ్‌లో 400కు పైగా పరుగులు చేస్తుందని అంచనా వేయలేం. అలా అని పది ఓవర్లలో అతి తక్కువ పరుగులు చేసి రెండు లేదా మూడు వికెట్లు కోల్పోయిన జట్టు అతి తక్కువ స్కోరుకే పరిమితమవుతుందని చెప్పలేం. అందుకే క్రికెట్‌లో ఏ జట్టు విజయం సాధిస్తుందో మ్యాచ్ పూర్తయ్యేవరకు చెప్పలేము. రేపటి భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌లో టీమిండియా గెలుస్తుందనే అంచనా వేస్తున్నప్పటికీ పాకిస్తాన్ భారత్‌ను ఓడించేందుకు ఎలాంటి ప్రణాళికలతో బరిలోకి దిగుతుందనేది ఆసక్తి రేపుతోంది.పంతం నెగ్గించుకుని..ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో నిర్వహిస్తుండటంతో.. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భద్రత పరిస్థితుల మధ్య పాక్‌లో తాము ఆడేది లేదని బీసీసీఐ స్పష్టంచేసింది. అవసరమైతే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనబోమని బీసీసీఐ స్పష్టమైన వైఖరిని వ్యక్తంచేసింది. దీంతో ఐసీసీ పాకిస్తాన్ బోర్డును భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై నిర్వహిద్దామని ఐసీసీ ప్రతిపాదించింది. తొలుత అంగీకరించని పాకిస్తాన్.. ఆ తర్వాత ఐసీసీ ప్రతిపాదనకు ఓకే చెప్పింది. దీంతో పాకిస్తాన్‌లో మ్యాచ్‌లు ఆడేదిలేదంటూ తమ పంతాన్ని నెగ్గించుకున్న టీమిండియా రియల్ మ్యాచ్‌లో ఎలా సత్తా చాటబోతుందనేదానిపై క్రికెట్ అభిమానుల దృష్టి నెలకొంది.

# పాపం పాకిస్తాన్ అభిమానులు.. ఈసారి మ్యాచ్ ఓడిపోయినా టీవీలు పగలగొట్టలేరు..



క్రికెట్ మైదానంలో దాయాది దేశాల సమరం అంటే ఉద్రిక్తతలు సామాన్యంగా ఉండవు. భారత్, పాక్ మ్యాచ్ అంటే ఇరు దేశాల అభిమానులకే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్‌కు పెద్ద పండుగతో సమానం. ముఖ్యంగా ఐసీసీ ఈవెంట్లలో భారత్, పాక్ మ్యాచ్ జరుగుతోందంటే క్రికెట్ ప్రపంచం చూపు మొత్తం అటువైపే ఉంటుంది. ఆ హై ఓల్టేజ్ మ్యాచ్‌లో ఏ జట్టు ఓడిపోయినా ఆ దేశ అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురవుతుంటారు. అయితే ఇప్పటివరకు జరిగిన ఐసీసీ మ్యాచ్‌ల్లో పాకిస్తాన్‌పై భారత్‌దే పై చేయి ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫిబ్రవరి 23 (ఆదివారం)వ తేదీన భారత్, పాక్ మ్యాచ్ జరగబోతోంది. ఇప్పటికే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పాకిస్తాన్‌కు భారత్‌తో మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి. సాధారణంగా భారత్‌తో జరిగే ఐసీసీ మ్యాచ్‌ల్లో పాకిస్తాన్ ఓడిపోతే ఆ దేశ అభిమానులు విపరీత చర్యలకు దిగుతుంటారు. భారత్ చేతిలో పరాజయాన్ని జీర్ణించుకోలేక అభిమానులు టీవీలు పగలగొడుతుంటారు అయితే ఈ సారి మాత్రం అలాంటి సీన్ ఉండదని ఆ దేశ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ. ఈసారి భారత్‌తో జరిగే పాకిస్తాన్ ఓడిపోయినా అభిమానులు టీవీలపై తమ ప్రతాపాన్ని చూపించలేరని చెబుతున్నాడు.

పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతోంది. ద్రవ్యోల్బణం ఆ దేశ వాసుల జీవనాన్ని పాతాళానికి పడేసింది. చిన్న చిన్న వస్తువుల రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో టీవీలు పగలగొట్టేంత సాహసం ఎవరూ చేయరని బాసిత్ అలీ చెబుతున్నాడు. కాగా, భారత్‌తో మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓడితే దాదాపు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించినట్టే. మ్యాచ్‌లో గెలిస్తే భారత్ సెమీ ఫైనల్ అవకాశాలు మరింత బలోపేతం అవుతాయి. దుబాయ్ వేదికగా ఆదివారం ఈ మ్యాచ్ జరగబోతోంది.

# టాస్ గెలిచిన ఆస్ట్రేలియా.. బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్..

ఛాంపియన్స్ ట్రోఫీ మరో రసవత్తర మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో నాలుగో మ్యాచ్ ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్ మధ్య లాహెూర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం ఇరు దేశాల అభిమానులు మాత్రమే కాదు క్రికెట్ ఫ్యాన్స్ అందరూ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. గ్రూప్– బిలో భాగంగా జరుగుతోన్న ఈ రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లండ్ బ్యాటర్లు పరుగుల వేట మొదలు పెట్టారు.వన్డే ఫార్మాట్‌లో ఇటీవలి కాలంలో ఈ రెండు జట్లు పేలవ ప్రదర్శనతో నిరాశపరిచాయి. టీమిండియాతో జరిగిన వన్డే సిరీస్‌ను ఇంగ్లండ్ 0–3తో కోల్పోయింది. ఇంక, ఆస్ట్రేలియాతో జరిగిన రెండు వన్డేల సిరీస్‌ను శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది. కాగా, కీలక ఆటగాళ్లు దూరం కావడంతో ఆస్ట్రేలియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌తో పాటు ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ మార్ష్, మార్కస్ స్టోయినిస్ వంటి స్టార్లు దూరమయ్యారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు గాడి తప్పింది.ప్యాట్ కమిన్స్ లేకపోవడంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్ నాయకత్వం వహించనున్నాడు. మరోవైపు భారత్‌తో ఓటమి కారణంగా ఇంగ్లండ్ జట్టులో కూడా జోష్ లోపించింది. అయితే ఆస్ట్రేలియా టీమ్‌తో పోల్చుకుంటే కాస్త బలంగానే కనిపిస్తోంది. మరి, ఈ రెండు జట్లలో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.తుది జట్లు:ఆస్ట్రేలియా: మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.ఇంగ్లాండ్: ఫిలిప్ సాల్ట్,



బెన్ డకెట్, జేమీ స్మిత్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

## టికెట్ ముక్క తెగడం లేదు.. ఏం చేయాలి..?



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ శుభారంభం అదిరింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది .తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ 46.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసి విజయం సాధించింది. టీమ్ ఇండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101లి) సెంచరీతో చెలరేగిపోయాడు. దీంతో భారత్ విజయం సులభంగా మారింది.అయితే ఈ మ్యాచ్ చూసేందుకు మాత్రం అభిమానులు ఎవరూ స్టేడియానికి రాలేదు. దుబాయ్ లోని మ్యాచ్ జరిగిన స్టేడియంలో మొత్తం సీటింగ్ సామర్థ్యం 25,000 కాగా.. సీట్లు మొత్తం ఖాళీగా ఉన్నాయి. వన్డేల్లో టీమ్ ఇండియా బరిలోకి దిగుతుందని తెలిస్తే గతంలో టికెట్టు ముక్క మిగిలేది కాదు. టికెట్ల కోసం ప్రేక్షకులు నానా తంటాలు పడేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. టీ20, ఐపీఎల్ ప్రభావం వల్ల వన్డే క్రికెట్ కు ఆదరణ తగ్గిపోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి చైర్మన్ లలిత్ మోడీ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. వన్డే క్రికెట్ ఫార్మాట్‌పై అతను ప్రశ్నలను లేవనెత్తుతూ, వన్డే క్రికెట్‌ను రద్దు చేసి మరిన్ని టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించాలా? అని ప్రశ్నించారు.

## నువ్వు టీమ్‌లో ఉండవ్..ఆ ప్లేయర్‌కు తేల్చి చెప్పిన గౌతమ్ గంభీర్..!



ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. షమీ బౌలింగ్‌లో అదరగొట్టగా, బ్యాటింగ్‌లో గిల్ సెంచరీతో రాణించాడు.అయితే భారత జట్టు స్థాయి తగ్గట్టుగా ఆడలేకపోయిందనే విమర్శలు వినిపించాయి. 100 పరుగులకే ఆలౌట్ చేయాల్సిన బంగ్లాదేశ్‌ను 200లకు పైగా పరుగులు చేయించడంపై విమర్శలు వెలువెత్తాయి.షమీ మినహా మిగిలిన బౌలర్లు పెద్దగా రాణించలేకపోయారు. దీంతో కోచ్ గంభీర్ జట్టు ఎంపికపై కీలక నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో జట్టు కూర్పుపై గంభీర్ ఆటగాళ్లతో చర్చించారు. దీనిలో భాగంగానే ఈ మ్యాచ్‌కి ముందు టీమిండియా స్టార్ ప్లేయర్‌తో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మధ్య హాట్ డిబెట్ నడిచినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో ఆడే ప్లేయింగ్ ఎలెవన్‌లో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు ఛాన్స్ దక్కేలా కనిపించడం లేదు.కుల్దీప్ యాదవ్‌తో మొహమాటం లేకుండా ముఖంపైనే నువ్వు టీమ్‌లో ఉండవ్ అని చెప్పినట్లు ప్రచారం సాగుతోంది.కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి అతని స్థానంలో వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకునే యోచనలో గౌతమ్ గంభీర్ ఉన్నట్టు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. పైగా బంగ్లాదేశ్‌తో జరిగిన మైదానంలోనే పాకిస్థాన్‌తో మ్యాచ్ కూడా జరుగనుంది. దీంతో కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి అతని స్థానంలో వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకురావాలని జట్టు యాజమాన్యం భావిస్తుంది. అలాగే హర్షిత్ రాణా స్థానంలో అర్షదీప్ సింగ్‌కు జట్టులో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భారత్ ప్లేయింగ్ ఎలెవన్: రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, అర్షదీప్ సింగ్, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి

## రోజుకు ఒక్కసారే భోజనం, నో బిర్యానీ.. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం 9 కిలోలు తగ్గిన షమీ..



కొంతకాలంగా గాయాల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిగ్గజ బౌలర్ మహ్మద్ షమీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బలంగా సన్నద్ధమయ్యాడు. మరో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా దూరం కావడంతో టీమిండియా బౌలింగ్ దళానికి షమీ నాయకత్వం వహిస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అంచనాలకు అనుగుణంగానే రాణించాడు. ఐదు వికెట్లు దక్కించుని బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశాడు. వన్డేల్లో బంగ్లాదేశ్‌పై అత్యుత్తమ గణాంకాలను నమోదు చేశాడు దాదాపు 14 నెలల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన షమీ ఫిట్‌నెస్ కోసం అమితంగా శ్రమించాడట. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చెమటోడ్చాడట. కఠినమైన వ్యాయామం, డైటింగ్ చేసి ఏకంగా 9 కిలోల బరువు తగ్గాడట. ఆ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షమీ వెల్లడించాడు. టీమిండియా మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూతో చిన్న చిట్‌చాట్‌లో పాల్గొన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. ఆ వీడియోలో షమీ తన ఆహారపు అలవాట్ల గురించి, గాయం నుంచి కోలుకునేందుకు చేసిన ప్రయత్నాల గురించి మాట్లాడాడు.గాయం నుంచి కోలుకుని తిరిగి ఫిట్‌నెస్ సాధించేందుకు చాలా శ్రమించా. నేను ఎన్‌సీఏకు వెళ్లేటపుడు దాదాపు 90 కిలోలు ఉన్నా. నేను స్వీట్లు పెద్దగా తినను. అలాగే రుచి కోసం ఎక్కువగా వెంపర్లాడను. కానీ, బిర్యానీ అంటే చాలా ఇష్టం. బిర్యానీకి దూరమవడం కొంత ఆందోళన కలిగించింది. నేను 2015 నుంచి టిఫిన్, లంచ్ మానేశాను. నేరుగా డిన్నర్ మాత్రమే చేస్తున్నా. మొదట్లో ఈ అలవాటు చాలా కష్టంగా అనిపించేది. ఆ తర్వాత అలవాటైపోయిందని షమీ వెల్లడించాడు.

# అలర్ట్.. ఆధార్‌లో మీ నంబర్, పేరు, అడ్రస్ ఎన్నిసార్లు మార్చుకోవచ్చో తెలుసా..



మీరు మీ ఆధార్ వివరాలను మార్పు చేసుకోవాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఆధార్ అప్‌డేట్ విషయంలో కొన్ని రూల్స్ పాటించాలి. లేదంటే మీ వివరాలు ఎప్పటికీ మారకుండా అలాగే ఉంటాయి. దీనికోసం ఏం చేయాలనే విషయాలను ఇక్కడ చూద్దాం.ప్రస్తుతం భారతీయులకు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా మారిపోయింది. అయితే దీనిని తీసుకుని పదేళ్లు దాటిన వారు సహా ఆధార్‌లో తప్పులు ఉన్న వారు కూడా సరిదిద్దుకోవాలని ఫ్రీ ఛాన్స్ ఇచ్చారు. గతంలో దీని గడువు డిసెంబర్ 14, 2024 వరకు ఉండగా, ఇటీవల జూన్ 14, 2025 వరకు పొడిగించారు. దీంతో మీ ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ (%ఖ్ఖిుఒఞ్ఖుఖితీ బజూఞ్ఛవ%) చేసుకునేందుకు జూన్ వరకు సమయం ఉంది.కానీ అప్‌డేట్ చేసుకునే విషయంలో మాత్రం కొన్ని తప్పులు చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆధార్ అడ్రస్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలను మార్పు చేసుకునే విషయంలో పరిమితి ఉందని చెబుతున్నారు. ఈ పరిమితి దాటితే మార్పు చేసుకునేందుకు మళ్లీ ఛాన్స్ ఉండదని అంటున్నారు.ఒకసారి మాత్రమేఈ క్రమంలో మీరు ఆధార్‌లో పేరును రెండుసార్లు మాత్రమే మార్చుకోవచ్చు. ఇక పుట్టిన తేదీని అయితే, ఒకసారి మాత్రమే మార్చుకునే ఛాన్సుంది. మరోవైపు ఆధార్ కార్డులో చిరునామాను ఎన్నిసార్లైనా మార్చుకోవచ్చు. మీరు మీ ఆధార్ అప్‌డేట్ చేసుకునే విషయంలో వీటిని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. లేదంటే తెలియకుండా మీరు డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఒకసారికి మించి మార్చుకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. ఈ మార్పులు కాకుండా ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో మరిన్ని మార్పులు అవసరమైతే, మీరు ప్రాంతీయ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. వారు అనుమతి ఇస్తే మార్పు చేసుకోవచ్చు.

ఫోన్ నంబర్...ఇక ఫోటో మార్పు విషయానికి వస్తే, ఆధార్ కార్డులో ఫోటో మార్చుకోవడానికి, ఎటువంటి పరిమితి లేదు. కానీ సాధారణంగా దీనిని అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చు. అయితే ప్రతి మార్పునకు సరైన విధానాన్ని అనుసరించాలి. ఫోటోతో పాటు, మీరు మీ మొబైల్ నంబర్‌ను కూడా మీకు కావలసినన్ని సార్లు అప్‌డేట్ చేసుకోవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చిరంజీవి చేతుల మీదుగా ‘మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్’ సెకండ్ ఎడిషన్ లాంచ్



చిరంజీవి చేతుల మీదుగా ‘మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్’ సెకండ్ ఎడిషన్ లాంచ్

ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై ‘మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్’ పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ - ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. ‘మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్’బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్’ బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... “హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి” అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

# ఓటీటీ కన్నా ముందే.. ఇదేం ట్విస్ట్ చినరాజు

‘సంక్రాంతికి వస్తున్నాం’తో ఈ ఏడాది సంక్రాంతికి భారీ విజయం అందుకున్నారు అగ్ర కథానాయకుడు వెంకటేశ్ (%ఎవఅన్ఞ్‌వంష్ట్ర%). ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జీ తెలుగు నేడు ఆసక్తికర ప్రకటన చేసింది. మార్చి 1న సాయంత్రం ఆరు గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గాఈ సినిమా ప్రసారం కానుందని తెలిపింది. సాధారణంగా ఏదైనా సినిమా థియేటర్లలో విడుదలయ్యాక కొన్ని వారాలకు ఓటీటీలోకి అడుగుపెడుతుంది. ఈక్రమంలోనే ‘సంక్రాంతికి వస్తున్నాం’ కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతుందని సినీప్రియులు భావించారు. జీ తెలుగు నుంచి ఈ సినిమా గురించి ప్రకటన వచ్చినప్పటికీ దానికి ఇంకా సమయం ఉంటుందని.. ముందు ఓటీటీలోనే వస్తుందని అందరూ అనుకున్నారు. అయితే సినీప్రియుల అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన ప్రకటన వెలువడటంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ‘సంక్రాంతికి వస్తున్నాం’ కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిందని మాట్లాడుకుంటున్నారు.



కథ... అమెరికాలో పెద్ద వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న తెలుగువాడు సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్). అతనితో సొంత రాష్ట్రంలో ఓ నాలుగైదు కంపెనీలు పెట్టించి.. ప్రజల మన్ననలు పొందాలన్న ఆలోచనతో తెలంగాణ సీఎం కేశవ (నరేశ్) అతనిని హైదరాబాద్‌కు తీసుకొస్తారు. అతని సెక్యూరిటీ బాధ్యతల్ని సీఎం మీనాక్షి (మీనాక్షి చౌదరి)కి అప్పజెబుతాడు. అయితే సత్య భాగ్యనగరానికి రాగానే పాండే గ్యాంగ్ అతన్ని కిడ్నాప్ చేస్తుంది. అయితే ఈ విషయం బయటకు పొక్కితే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో సీఎం కేశవ.. ఓ రహస్య ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించుకుంటాడు. ఇందుకోసం మాజీ పోలీస్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ యాదగిరి దామోదర రాజు అలియాస్ చిన్నరాజు (వెంకటేశ్)ను రంగంలోకి దించాలని భావిస్తారు. దీంతో ఈ ఆపరేషన్ కోసం రాజును ఒప్పించే బాధ్యతను అతని మాజీ ప్రేయసి మీనాక్షి తీసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? పోలీస్ వ్యవస్థపై కోపంతో ఉద్యోగాన్ని వదిలేసిన రాజును ఈ ఆపరేషన్ కోసం మీనాక్షి ఎలా ఒప్పించింది? తన భర్త ప్రేమ విషయం తెలిసి ఆ ఆపరేషన్‌కు పంపించడానికి భాగ్యం ఎదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ.

## ఈ వారం డబ్బింగ్ చిత్రాలదే పై చేయి!

ఫిబ్రవరి 21న తెలుగులో ఐదు చిత్రాలు విడుదలైతే, అందులో మూడు స్ట్రయిట్ తెలుగు సినిమాలు, రెండు తమిళ డబ్బింగ్ మూవీస్. చిత్రం ఏమిటంటే... తెలుగు స్ట్రయిట్ మూవీస్ కంటే డబ్బింగ్ సినిమాలే ఈ వీకెండ్ లో సందడి చేస్తున్నాయి. పోనీ అవేమైనా తమిళ స్టార్ హీరోలు నటించిన సినిమాలా? అంటే కాదు. నటులుగా ఇప్పుడిప్పుడే బులిబులి అడుగులు వేస్తున్న వాళ్ళు చేసి సినిమాలు. ఈ శుక్రవారం తెలుగులో ‘బాపు‘రామం రాఘవం ‘ది డెవిల్స్ ఛైర్’ సినిమాలు వచ్చాయి. ‘బాపు’ సినిమా కథ నచ్చి సీనియర్ నటుడు బ్రహ్మాజీ అసలు రెమ్యూనరేషనే తీసుకోకుండా చేశానని చెప్పారు. దయా దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కింది. ఓ సన్నకారు రైతు కుటుంబం



ఆర్థిక ఇబ్బందుల్ని తాళలేక అందులోంచి బయటపడటం కోసం ఇంటి పెద్దాయనను తుదముట్టించడానికి సిద్ధపడే నిస్సహాయతను ఈ సినిమాలో చూపించారు. బ్రహ్మాజీ పాటు ఆమని ‘బలగం’ సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలోని చేదు నిజాలను తట్టుకోవడానికి, సినిమాను ప్రోత్సహించడానికి జనాలు ఆసక్తి చూపించడం లేదు. ఇక మరో సినిమా ధనరాజ్ హీరోగా నటించి, తొలిసారి దర్శకత్వం వహించిన ‘రామం రాఘవం’. ఈ సినిమాలో ధనరాజ్ తండ్రిగా ప్రముఖ నటుడు, దర్శకుడు సముతిరఖని నటించాడు. అలానే ఆయన భార్యగా ప్రమోదిని చేసింది. ఇతర కీలక పాత్రలను చక్కని గుర్తింపు ఉన్న నటీనటులే చేశారు. అయితే... ఇది కూడా ‘బాపు’ మాదిరి కథాంశంతో తెరకెక్కిందే. తండ్రి ఆదర్శాన్ని అర్థం చేసుకోలేని కొడుకు తప్పుడు మార్గంలోకి వెళ్ళిపోయి, చివరకు తండ్రినే హతమార్చాలని అనుకుంటాడు. నటీనటులు ప్రతిభా పాటవాలు ఎలా ఉన్నా... ఈ కథను కూడా జనాలు పెద్దంతగా మనసుకు ఎక్కించుకోవడం లేదు. ఇక మూడో సినిమా ‘ది డెవిల్స్ ఛైర్’ గురించి ఎవరూ మాట్లాడుకోవడం లేదు.స్ట్రయిట్ తెలుగు సినిమాల పరిస్థితి ఇలా ఉంటే... చిత్రంగా ఈ శుక్రవారం విడుదలైన రెండు తమిళ చిత్రాలు బెటర్ టాక్ ను, కలెక్షన్స్ ను తెచ్చుకున్నాయి. గతంలో ‘పా పాండి’ సినిమాను డైరెక్ట్ చేసిన ధనుష్ గత యేడాది ‘రాయన్’ మూవీని తెరకెక్కించాడు. అందులో అతనే హీరో కూడా. అయితే తాజాగా తాను దర్శకత్వం వహించిన ‘జాబిలమ్మ నీకు అంతకోపమా’ చిత్రంతో మేనల్లుడు పవిష్ ను హీరోగా పరిచయం చేశాడు. ఈ సినిమాలో అనికా సురేంద్రన్ నాయికగా నటించింది. కథ గొప్పగా లేకపోయినా... ఎక్కడా బోర్ కొట్టకుండా సరదా సరదాగా సాగిపోయిందని చెబుతున్నారు.

# 11 సార్లు నీళ్లు తాగండి.. హీట్ 151కి చేరవచ్చు

థర్టీ ఈయర్స్ పృథ్వీ గురించి పరిచయం అక్కర్లేదు. కమెడీయన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్‌గా ఎన్నో చిత్రాలతో అలరించారు. సినిమాలు చేస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. వైసీపీ పార్టీలో కొంత జర్నీ చేశాక అక్కడ చెడి.. బయటకు వచ్చారు. తదుపరి తాను విమర్శించిన జనసేన పార్టీలో చేరారు. సమయం కుదిరిన ప్రతిసారీ వైసీపీపై ధ్వజమెత్తుతుంటారు. సినిమా వేదికలపై, తాను నటించిన చిత్రాల్లో సరదగా ఆ పార్టీపై డెరెక్ట్‌గానో, ఇన్‌డైరెక్ట్‌గానో కామెంట్స్ చేస్తుంటారు. ఈ మధ్యకాలంలో సినిమా వేడుకల్లో ఆయన చేసిన కామెంట్స్ విపరీతంగా వైరల్ అయ్యాయి. దాంతో ట్రోల్ అయ్యారు. సినిమా వేదికలపై చేసే కామెంట్ల వల్ల ఆయా చిత్రాలకు నష్టం జరుగుతుందని గమనించిన పృథ్వీ తన భావాలను స్వేచ్ఛగాఅభిమానులతో పంచుకునేందుకు ఇప్పుడు సోషల్




మీడియాలో అడుగుపెట్టారు. శనివారం ఆయన ఎక్స్ ఖాతాను ఓపెన్ చేశారు. అందులో ఆసక్తికర ట్వీట్ చేశారు.“హాయ్ నేను మీ థర్టీ ఈయర్స్ పృథ్వీ, కొత్తగా ఎక్స్ ఖాతాను తెరిచాను. నేను నా భావాలను స్టేజ్‌పై వ్యక్త పరుచ్తుంటే చాలామంది ఫీల్ అవుతున్నారు. కాబట్టి నేటి నుంచి ఈ ఎక్స్ అనే వేదిక ఉపయోగించుకుని నా భావ ప్రకటన స్వేచ్ఛను తెలియపరుస్తాను” అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అయితే ఆయన పోస్ట్‌ను బట్టి చూస్తే ఆయనకు వ్యతిరేక పార్టీకి కామెంట్ల సెగ మొదలైనట్లే అని ర్థమవుతుంది.ఇటీవల లైలా వేడుకలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదమైన సంగతి తెలిసిందే! దాంతో లైలా చిత్రాన్ని బాయ్‌కాట్ చేయాలని సంబంధిత పార్టీ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సినిమాను, పృథ్వీని టార్గెట్ చేసి ట్రోల్ చేశారు.11 సార్లు నీళ్లు తాగండి.. హీట్ 151కి చేరవచ్చు..ఇలా ఎక్స్‌లో అడుగుపెట్టారో లేదో.. సెటైర్లు మొదలుపెట్టారు పృథ్వీ. “రోజుకు 11సార్లు నీళ్లు తాగండి. అసలే ఎండాకాలం, 151 డిగ్రీలకు హీట్ టచ్ అచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. నా తోటి సోదరుల కోసం ఈ చిట్కాలు” అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమ్మ... అమ్మమ్మ... బామ్మ... నిర్మలమ్మ!



ప్రముఖ నటి నిర్మలమ్మ గతించి 16 ఏళ్ళయింది. ఇప్పటికీ నిర్మలమ్మ నటించిన అనేక చిత్రాలు బుల్లితెరపై కనువిందు చేస్తూనే ఉంటాయి. బాలకృష్ణ, చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, మోహన్ బాబు వంటి హీరోలకు అమ్మమ్మగా, బామ్మగా నటించిన నిర్మలమ్మ అంతకుముందు మహానటులు యన్టీఆర్, ఏయన్నార్ కు, తరువాతి తరం హీరోలు శోభన్ బాబు, కృష్ణకు కూడా తల్లిగా నటించి మెప్పించారు.చిత్రసీమలో అందరి చేత నిర్మలమ్మ అంటూ గౌరవం అందుకున్న ఆమె 1943లో ‘గరుడగర్వభంగం’లో ఓ చెలికత్తె పాత్రలో తొలిసారి తెరపై తళుక్కుమన్నారు. తరువాత 1961లో ‘కృష్ణప్రేమ’లో రుక్మిణి పాత్రతో మళ్ళీ తెరపై కనిపించారు. అప్పటి నుంచీ నాలుగు దశాబ్దాల పాటు నటిస్తూనే ఉన్నారు. ప్రముఖ రంగస్థల నటుడు జీవీ కృష్ణారావును పెళ్ళాడారామె. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి ‘భార్యాభర్తలు’లో ఏయన్నార్ కు తల్లిదండ్రులుగా నిర్మలమ్మ, గుమ్మడి నటించారు. ఆ తరువాత దాదాపు 20 చిత్రాల్లో వారిద్దరూ భార్యాభర్తలుగా నటించడం విశేషం! ‘మయూరి’ చిత్రంతో ఉత్తమ సహాయనటిగా, ‘సీతారామరాజు’లో బెస్ట్ కేరెక్టర్ ఆర్టిస్ట్ గా నంది అవార్డులు అందుకున్న నిర్మలమ్మ నాటకరంగంలోనూ పలు బహుమానాలు సొంతం చేసుకున్నారు. 2009 ఫిబ్రవరి 19న కన్నుమూసిన నిర్మలమ్మను తెలుగు ప్రేక్షకులు ఎన్నటికీ మరచిపోలేరు.

## కన్యత్వం ఒక రాత్రిలో ఖర్చు అవుతోంది..అందులో ఏం ఉండదు..స్టార్ హీరోయిన్ బోల్డ్ కామెంట్స్



సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకరిని వివాహం చేసుకున్నా వారే.మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు.సరిగ్గా ఇలాంటి ఘటనే బాలీవుడ్‌లో ఒకటి జరిగింది.ఓ హీరోయిన్ కన్యత్వం గురించి బోల్డ్ కామెంట్స్ చేసింది. కన్యత్వం అనేది ఒక రాత్రిలో ఖర్చు అయిపోతుందని షాకింగ్ కామెంట్స్ చేసింది. ఈ కామెంట్స్ చేసింది మరెవ్వరో కాదు.. ప్రియాంక చోప్రా. బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా క్రేజ్ గురించి ప్రత్యేకం చెప్పాల్సిన పనిలేదు.నువ్వు ఈ లక్షణం మార్చుకో: మహేష్‌బాబుకు రాజమౌళి సీరియస్ వార్నింగ్చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తి చూపించిన ప్రియాంక చోప్రా చదువు పూర్తి కాగానే మోడల్ రంగంవైపు అడుగులు వేసింది. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకోవడంతో ప్రియాంక చోప్రా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. మిస్ వరల్డ్‌గా గెలవడంతో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు వెల్లువలా వచ్చాయి.

# గుడ్ న్యూస్ చెప్పిన సెలబ్రిటీ జంట..విడాకులు వాపస్..?



ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువుగానే ఉంది. అందులోనూ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేకుండాపోయింది. ఏ రోజు ఏ సెలబ్రిటీ విడాకులు గురించి ప్రకటిస్తారో అనే విధాంగా పరిస్థితి మారిపోయింది. సినిమా షూటింగ్ సమయంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం..ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకోలేక , కలిసి ఉండలేక విడాకుల బాట పడుతున్నారు. చాలామంది సెలబ్రిటీల జీవితాలు ఇలాగే ఉన్నాయి.భాషతో సంబంధం లేకుండా సెలబ్రిటీలు చాలామంది విడాకులు తీసుకుంటున్నారు. తెలుగులో నాగచైతన్య-సమంత, పవన్ కల్యాణ్ - రేణు దేశాయ్, డైరెక్టర్ క్రిష్, చిరంజీవి కూతురు శ్రీజ, నాగబాబు కూతురు నిహారిక ఇలా చాలామంది తెలుగు సెలబ్రిటీలు విడాకులు తీసుకున్నారు. తమిళంలో కమల్ హాసన్ , ధనుష్, వంటి వారితో పాటు, బాలీవుడ్‌లో హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ వంటి సూపర్ స్టార్లు సైతం తమ వైవాహిక జీవితానికి గుడ్ బై చెప్పి ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు.

100కు పైగా ఎక్కువ లిప్ లాక్స్ పెట్టిన ఏకైక హీరో...స్టార్ హీరోయిన్స్‌ను పీల్చి పిప్పి చేశాడుగా..!ఈ లిస్ట్‌లో స్టార్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కూడా చేరారు. ఏఆర్ రెహమాన్ భార్య సైరా బాను తన భర్త నుంచి విడిపోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.విడాకులపై సైరా బాను మాట్లాడుతూ..తమ మధ్య సయోధ్య చేయలేని దూరం పెరిగిపోయిందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని సైరా బాను తన ప్రకటనలో చెప్పుకొచ్చారు. ఏఆర్ రెహమాన్‌కు ఆయన భార్య విడాకులు ఇవ్వడంపై సినీ వర్గాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. అయితే తాజాగా జంట తిరిగి కలిసిపోవడానికి ప్రయత్ని స్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల సైరా బాను అనారోగ్యంతో బాధ పడితే, ఏఆర్ రెహమాన్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని సైరా బాను తరుపు లాయర్ బయటపెట్టారు. మాజీ భార్యతో విడిపోయినప్పటికీ ఆమె అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఏఆర్ రెహమాన్ సపోర్ట్‌గా ఉండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861